స్థాపితము 1926 రిజిష్టర్ నెం. ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి. ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 211 :: హైదరాబాద్, శనివారము 12 - 8 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

101690

టిక్కెట్లు లేని ప్రయాణీకులు

న్యూఢిల్లీ, ఆగస్టు 11

1961 జనవరి 1 నుంచీ జూన్ 30 వరకూ 50,60,524 మంది టిక్కెట్లు లేకుండా రైళ్ళలో ప్రయాణం చేశారనీ కనుగొనబడినదనీ, 1960లో ఆదేశాలంలో ఆ విధముగా ప్రయాణము చేసినవారి సంఖ్య 47,95,415 మంది అనీ, ఉత్తర రైల్వేలో అది అన్ని రైల్వేలకంటె ఎక్కువనీ కేంద్ర రైల్వేల ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి యీవాళ లోకసభలో శ్రీ దర్శన్ సింగ్ ప్రశ్నకు ఇచ్చిన లిఖిత సమాధానములో తెలియ జేశారు.

రాజస్థాన్‌లో రెండవ వ్యవసాయ క్షేత్రం

న్యూఢిల్లీ, ఆగస్టు 11

రాజస్థాన్‌లోని జెట్సర్‌లో సూరత్‌ఘర్‌లో ఉన్నట్టి యాంత్రిక వ్యవసాయ క్షేత్రమొకటి ఏర్పరచబడగలదని నేడు లోకసభలో వ్యవసాయశాఖ ఉపమంత్రి ఎం. వి. కృష్ణప్ప తెలిపారు. మిగతా ఏ రాష్ట్రంలోనైనా 30 వేల ఎకరాల సేద్యపుభూమిని ఉత్పాదించడానికి దాదాపు 20 వేల మందిని ఖాళీచేయించవలసి ఉంటుంది కావున రాజస్థాన్ ఈవ్యవసాయ క్షేత్ర స్థాపనకు ఎన్నుకోవైనదని వీరు పేర్కొన్నారు. రాజస్థాన్‌లో బంజరు భూములు పుష్కలముగా ఉన్నాయి.

రు. 437 లక్షలతో వ్యవసాయ విశ్వవిద్యాలయ స్థాపన

న్యూఢిల్లీలోవిజ్ఞాన భవనములో ప్రధాని శ్రీజవహర్‌లాల్ నెహ్రూఅధ్యక్షతన రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశము ఈనెల 10వతేదిన ప్రారంభమైనది. ఇందు జాతి సమైక్యతకు సంబంధించిన సమస్యలు చర్చకు వచ్చాయి.

రాష్ట్ర శాసనసభలో బిల్లు ప్రతిపాదన

హైదరాబాద్, ఆగస్టు 11

మనదేశంలో ఏర్పరచబడే నాలుగు వ్యవసాయ విశ్వవిద్యాలయాలలో ఒకటి ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పరచబడగలదన్న ఆశాభావాన్ని రాష్ట్రవ్యవసాయ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి నేడు శాసనసభలో వ్యక్తీకరించారు.

ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ విశ్వవిద్యాలయ స్థాపనకు వీరు ఒక బిల్లును ప్రతిపాదించారు. దీనికై రు. 437 లక్షలు అవసరమౌతాయి. ఇందులో రు. 279 లక్షలుఅనావృతవ్యయం, రు. 158 లక్షలు ఆవృత వ్యయం.

ఈ విశ్వవిద్యాలయానికి మేనేజిమెంట్ బోర్డు అకడమిక్ కౌన్సిల్ యితర విశ్వ విద్యాలయాలకు వలె బోర్డుఆఫ్ స్టాట్యూట్స్ ఉంటాయి. ఇంకా యీ విశ్వ విద్యాలయంలో ఒక వ్యవసాయపరిశోధనాలయఏర్పరచబడుతుంది. వ్యవసాయ మరియు గృహ విజ్ఞాన ఎక్స్‌టెన్షన్ సర్వీసు గూడా దీనిలో ఉంటుంది. వ్యవసాయంపైయువజనులకు ఆసక్తినిపెంపొందింప చేయడం దీనిలక్ష్యం.

ఈబిల్లుపై జరిగినచర్చలోపాల్గొన్న సభ్యులంతా వ్యవసాయ విశ్వ విద్యాలయ స్థాపనను ఆహ్వానించారు. రాష్ట్రంలోని రైతులకు ఈవిశ్వవిద్యాలయం ఎక్కువ లాభకారిగా ఉండాలంటే ఈబిల్లులో చాలా మార్పులు అవసరమన్నారు. స్వతంత్రపార్టీ ఉపనాయకుడు శ్రీ వి. రాజగోపాల నాయుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య రాష్ట్ర ఎగువ దిగువ సభ్యులతో ఏర్పరచబడు సెలక్టు కమిటీకి ఈ బిల్లు నివేదింపవలసినదని సూచించారు. డాక్టర్ ఎం. చెన్నారెడ్డి (కాం) ఈ బిల్లు శాసనసభ ప్రస్తుత సమావేశములోనే ఆమోదింపబడాలన్నారు. యూనివర్సిటీ మేనేజిమెంటు బోర్డుకు వ్యవసాయ మంత్రి చెయిర్మెన్‌గా ఉండరాదని ప్రభుత్వ వ్యవసాయ ఆర్థిక శాఖ కార్యదర్శులు ఈ బోర్డులో ఎక్స్‌అఫీషియో సభ్యులుగా ఉండరాదని ఆ విధంగా జరిగిన ఇది గూడా ఒకప్రభుత్వశాఖవలె తయారు కాగలదన్నారు.

తృతీయ ప్రణాళికలో పారిశ్రామిక అభివృద్ధి

శ్రీ సతీశ్‌చంద్ర రేడియో ప్రసంగం

న్యూఢిల్లీ, ఆగస్టు 11

మన సాంఘిక ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడమే తృతీయ ప్రణాళికాకాలంలో పారిశ్రామిక అభివృద్ధి కార్యక్రమం ఉద్దేశమని కేంద్ర వాణిజ్య, పారిశ్రామిక శాఖ ఉపమంత్రి శ్రీ సతీశ్‌చంద్ర హిందీలో ఆకాశవాణి ఢిల్లీ కేంద్రంనుంచి ప్రసంగిస్తూ పేర్కొన్నారు. జాతీయదాదాయం ఉపాధిలభ్యత- వీరికి సంబంధించిన దీర్ఘకాలిక లక్ష్యాలను సాధించేందుకుగాను వచ్చే 15 సంవత్సరాల అవసరాలూ దృష్టిలో పుంచుకొనడమయిందని ఆయనఅన్నారు.

విదేశ సహాయంతో ప్రమేయములేని స్వయంపోషకమయిఆర్థికవ్యవస్థ ఏర్పడేందుకు ప్రాతిపదిక పరిశ్రమలనూ, భారీయంత్రనిర్మాణ పరిశ్రమలనూ నెలకొల్పడం అవసరమనిఆయన చెప్పారు. విలాసవస్తువుల వాడకాన్ని తగ్గిస్తూ, ప్రాథమికావసరాలను తీర్చడానికి యేర్పాట్లుచేయడమే తృతీయ ప్రణాళిక ఉద్దేశమని ఆయనఅన్నారు

(చివర పేజీ చూడుడు)

స్వేచ్ఛావాతావరణ ప్రపంచ నిర్మాణమే అమెరికా లక్ష్యం

భారతదేశం సాధించిన అభివృద్ధికి చెస్టర్ బౌల్సు జోహార్లు

న్యూఢిల్లి, ఆగస్టు 11

"స్వేచ్ఛా వాతావరణ" ప్రపంచనిర్మాణమే అమెరికాలక్ష్యం. అని అమెరికా విదేశాంగ శాఖ అండర్ సెక్రటరీ చెస్టర్ బౌల్స్ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ వర్ల్డు ఎఫైయిర్సులో ప్రసంగిస్తూ వక్కాణించారు.

"ఎవరికివారు తమ భవితవ్యతలను స్వేచ్ఛగా తీర్చిదిద్దుకోటానికి" చేసుకొంటున్న కృషికి అమెరికా తోడ్పడటానికి యత్నిస్తున్నది అన్నారాయన. "మీరు ఎలాంటి భవితవ్యతను ఎంచుకుంటున్నారనే విషయంలో మాకు ఎలాంటి సంశయమూలేదు. స్వాతంత్ర్యము, న్యాయంతో కూడినశాంతినే మీరు ఎంచుకుంటారని మాకుతెలుసు, అది మీవారసత్వంలోనే ఉన్న సత్యం ఇందుకు మేము సహాయపడ గలుగుతున్నందుకు ఆనందిస్తున్నాము. అది మాకు గౌరవంగా పరిగణిస్తున్నాము అయితే స్వయంకృషిమీదనే మీ విజయము ఆధారపడి ఉన్నది. నిర్ణాయక వాక్కు మీది, దాని ఘనత కూడా మీకే చెందుతుంది" అన్నారు శ్రీ బౌల్స్

గతశతాబ్దంలో ఇండియా సాధించిన మహత్తర అభివృద్ధికి శ్రీ బౌల్స్ జోహారు లర్పించారు. 1951లో రాయబారిగా తాను ఇండియా వచ్చినప్పుడు తొలి పత్రికా విలేఖరులసమావేశంలో చెప్పిన జోస్యాలు రెండూ నిజమయినవని అన్నారు. వీటిలో ఒకటి "భారతదేశం ముందు బృహత్తర సమస్యలు ఉన్నప్పటికీ వాటిని అధిగమించగల ధైర్యం, నాయకత్వం, సంకల్పబలం, అవగాహన మీకున్నవి" రెండవది:- భారత-అమెరికాల మధ్య పలు విషయాలలో అభిప్రాయభేదాలు ఉన్నప్పటికీ " ఈఉభయదేశాల మధ్యగల మౌలిక లక్ష్యాలలోని సామీప్యం అన్నిసమస్యలను అధిగమించేటట్లు ఉభయులమధ్య సన్నిహిత త్వాన్ని పెంపొందింప జేయగలదు", శ్రీ బౌల్స్ తన ప్రసంగంలో వచ్చేదశాబ్దంలో భారత-అమెరికా దేశాలు మరింత సాన్నిహిత్యాన్ని సాధించగలవు అని కూడా జోస్యం చెప్పారు. "ఇప్పుడు మన మధ్య సద్భావం మరింతగా పెరిగిపోయిందని భావిస్తున్నాను" అన్నారాయన. సుస్థిర శాంతి సౌభ్యాలతో విరాజిల్లే ఉజ్వల ప్రపంచ నిర్మాణం మన ఉభయుల లక్ష్యం కాబట్టి మన ప్రయోజనాలు ఏకీభవిస్తున్నవి" అని శ్రీ బౌల్స్ అన్నారు.

అమెరికా విదేశాంగ విధానంలోని ముఖ్యసూత్రాలను శ్రీ బౌల్స్ వివరించారు.

ఇండియా, పాకిస్థాన్‌లతో అమెరికా సంబంధాలను గురించి అడిగిన ఒక ప్రశ్నకు శ్రీ బౌల్స్ జవాబిస్తూ భారతదేశానికి అమెరికా భారీఎత్తున ఆర్థిక సహాయంచేస్తున్నది సింధులోయ ప్రాజెక్టుకు సహాయంనెరపటంద్వారా భారత పాకిస్థాన్ దేశాలు సన్నిహితం కావడానికి కూడా అమెరికాతోడ్పడుతున్నదనిఅన్నారు. "ఇక్కడఒక్కవిషయం స్పష్టంచేయాలను కుంటున్నాను. ఒక చేతితో మీకు సహాయం అందిస్తూ మరొక చేతితో దేశాభివృద్ధిని విఫలం చేయాలనుకోవటం అల్పత్వమనిపించుకుంటుంది. మీపైదాడి జరిగితే అమరునాడే మేము మీకు అండగా నిలుస్తాము" అని శ్రీ బౌల్స్ వక్కాణించారు.

ప్రేలుడు ప్రమాదంలో ఒకనిమృతి

హైదరాబాద్, ఆగస్టు 11

ఖమ్మం జిల్లాలోని ఎల్లందులో అబ్దుల్ మజీద్ అనే వ్యక్తి గత 8 వ తేదిన మధ్యాహ్నం 2 గంటల సమయంలో తన యింటపాకాయలు తయారు చేస్తుండగా ఆకస్మాత్తుగా ప్రేలుడుసంభవించింది. ఈప్రమాదంలో అతని ముఖానికీ, రొమ్ముకు తీవ్రంగా గాయాలు తగిలాయి. ఆదే రోజు సాయంత్రం 4.30 గంటలకు అతను మరణించాడు. పరిమాదాన్నిగూర్చి దర్యాప్తు జరుగుతున్నది.

అలీఘర్ విశ్వవిద్యాలయ వ్యవహారాలు

విచారణ కమిటి రిపోర్టుపై లోకసభలో చర్చ

న్యూఢిల్లి, ఆగస్టు 11

అలీఘర్ ముస్లిం యూనివర్సిటి వైస్‌ఛాన్సలర్‌ను తొలగించాలని యూనివర్సిటి వ్యవహారాల విచారణకు రాష్ట్రపతి పక్షాన ఒక సందర్శకుల కమిటిని వేయాలని నేడు లోకసభలో ప్రకాశ్ వీర్ శాస్త్రి (ఇండి) కోరారు.

అలీఘర్ విశ్వవిద్యాలయ విచారణ కమిటి రిపోర్టుపైచర్చను ప్రారంభిస్తూ వీరు విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ అవినీతిపరుడని యునివర్సిటిని సక్రమంగా నడుపలేక పోతున్నాడని ఈ విశ్వవిద్యాలయం మతపాఠిక కమ్యూనిస్టులకు కూడలి అయిందని అన్నారు. ఈ విశ్వవిద్యాలయ ప్రొఫెసరు ఒకరు వ్రాసిన చరిత్ర పుస్తకము మావ్ టుంగ్ కు చౌ ఎన్ లే కు అంకితం ఇవ్వబడింది. దానిని వీరు సభలోప్రదర్శిస్తూ విద్యార్థులచేర్చుకోవడం అధ్యాపకుల నియామకం యూనివర్సిటి నిధుల వినియోగము మొదలగు అన్నింటా అవినీతి తాండవిస్తున్నదన్నారు.

పోచంపాడు ప్రాజెక్టు

న్యూఢిల్లీ, ఆగస్టు 11

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంనుండి కేంద్రానికి పంపబడిన నవరించబడిన పోచంపాడు ప్రాజెక్టు (గోదావరి శాఖవు) పత్రాలు పరిశీలనలో ఉన్నవని కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి ఉపమంత్రి జె. ఎల్. హథి నేడు లోకసభలో తెలిపారు.

శ్రీ పాండా వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ కడమ్ డామ్ పునర్ నిర్మాణపుపని కొనసాగుతున్నదని అది త్వరలో పూర్తి కాగలదని ఆశింపబడుతున్నదని అన్నారు

వంశధారా ప్రాజెక్టు నిర్మాణం

న్యూఢిల్లీ, ఆగస్టు 11

ఒరిస్సా ప్రభుత్వం మరియు కేంద్ర ఆమోదాన్ని పొందనిది వంశధారా ప్రాజెక్టుపనిని చేపట్టవద్దని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సలహా ఇచ్చినటుల నేడు లోకసభలో ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి ఉప మంత్రి జైసుఖ్‌లాల్ హథి చెప్పారు.

నీరడివద్ద వంశధారానదిపైఆనకట్ట నిర్మాణానికి గత ఫిబ్రవరిలో ప్రారంభోత్సవం జరిగిన సంగతి పాఠకులకు విదితమే.

ప్రివిలేజి తీర్మానం ఉపసంహరణ

లఘుపరిశ్రమలమంత్రి క్షమాపణపై సభాపతి ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 11

లఘుపరిశ్రమలమంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ "తనపై చేసిన ఆరోపణలకు తయారుచేసిన జవాబుపత్రిని సభలో ప్రవేశపెట్టుటకు ముందు సభ్యులకు, పత్రికలవారికి పంచిపెట్టినందుకు" క్షమాపణ చెప్పుకోగా ప్రివిలేజితీర్మానం ఉపసంహరింపబడినట్లు సభాపతి ప్రకటించారు.

మంత్రి క్షమాపణ చెప్పుకొనుట గౌరవంతో కూడినపని అని శ్రీ కాళేశ్వర్ రావు అన్నారు. సభ్యులుగాని, మంత్రులుగాని యెట్టి ప్రకటనలనైనా పత్రికలకు పంచుటకు ముందు సభాపతి అనుమతి పొందాలని బడ్జెట్ ఉపన్యాసం సందర్భంగా యింతకుముందు యిచ్చిన రూలింగ్ వుందని, యే ప్రకటననైనా సభాధ్యక్షునిఅనుమతిలేకుండా అచ్చువేయుట సభ్యులకుపంచుట ఒక పొరపాటని, కాని దానిని పత్రికలవారికిచ్చుట యింతకు ముందిచ్చిన రూలింగ్‌కు భంగకరంగా యుందని, సభాపతి రూలింగ్‌ను ఖచ్చితంగా అనుసరించకున్న కార్యక్రమాన్ని నిర్వహించుట కష్టమని ఆయనఅన్నారు.

"మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ తన జవాబు ప్రతిని పాత్రికేయుల కందజేయుట దురుద్ధేశంతో కూడినపనని కాకున్నా సరియైనపద్ధతికాదు, నేను దురుద్దేశంతోఆయననునిందించుటలేదు నాకు ఒకరియెడ క్రోధమూలేదు. మంత్రి తానుచేసినపని పొరపాటని అంటున్నాడు. కనుక తీర్మానాన్ని ఉపసంహరిస్తున్నా కాని తాను చేసిన పనిని సమర్థించుకొనుటకు తీర్మానము చర్చకువచ్చినపుడు మంత్రిసభాక్షమలను మితపరచబడినవని, సంపూర్ణాధికారముగలవని విభజించి తప్పుకోజూచుట ఆశ్చర్యంగా యుంది" "అన్నారు శ్రీ కాళేశ్వరరావు.

మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ మాట్లాడుచు "బడ్జెట్ ఉపన్యాస సందర్భంలో సభాపతిరూలింగ్ యిచ్చినపుడు సభలోలేకుంటినని, సభలో ప్రవేశపెట్టుటకు పూర్వము పత్రికలవారికి సభ్యులకు అందజేయుట పొరపాటుకాదని భావించానని, తనగౌరవంకన్నా సభాగౌరవం ముఖ్యమగునుక క్షమాపణ చెప్పుకుంటున్నా" నని అన్నారు.

అంతకుముందు శ్రీగోపాల్ రావు ఎక్కోటే (కాం) తీర్మానంపై మాట్లాడుచు నిజానికి మంత్రిచేసినపని తప్పే అయినా ఆచరణలో అట్టి విధానముం దని. ఇకముందు యెవరుకూడ సభాపతి అనుమతిపొందనిదే మంత్రిచేసినట్లు చేయకుండా రూలింగ్ యివ్వాలని. మంత్రి యెట్టిదురుద్దేశం జవాబుపత్రులను ముందుంచలేదని యింతవరకే తెలిపాడు గనుక తీర్మానాన్ని ఉపసంహరించాలని కోరాడు.

రాజస్థాన్‌లో నూనె గనులకై అన్వేషణ

ఫ్రెంచి పెట్రోలియంసంస్థ తోడ్పాటు

న్యూఢిల్లీ, ఆగస్టు 11

రాజస్థాన్‌లోని జైసాల్మార్ ప్రాంతంలో మూడు సంవత్సరాల పాటు పెట్రోలియం. అన్వేషణకై పూనుకోవడానికి ఇంధనతైలం మరియు ఖనిజ వాయువుల కమిషన్ ఒక ఫ్రెంచి పెట్రోలియన్ ఇన్‌స్టిట్యూట్ మధ్య అంగీకారం కుదిరిందని నేడు కేంద్ర గనులు ఇంధనతైలశాఖామంత్రి కె. డి. మాలవీయ లోకసభలోతెలిపారు.

ఈ అన్వేషణా కార్యక్రమములో విదేశీ మారక ద్రవ్యం రు. 4 కోట్ల మేరకు అవసరం కాగలదని లెక్కకట్టబడిందని ఫ్రెంచిప్రభుత్వంతమొత్తాన్ని ఇవ్వగలదని రెండు ప్రభుత్వాల మధ్య ఈ పరస్పర సౌకర్యాన్ని సంప్రదింపులు జరుగగలవని వీరు సూచించారు.

ఉభయ పాకిస్తాన్‌ల మధ్య రైల్వేలైను

న్యూఢిల్లీ, ఆగస్టు 11

పార్లమెంటు బడ్జెటు సమావేశం ఇవ్వబడినప్పటినుండీ ఇప్పటివరకు భారతదేశం మీదుగా ఉభయ పాకిస్తాన్‌ల మధ్య రైలు మార్గాన్ని కలుపాలనే ప్రతిపాదనపై ఎట్టి అభివృద్ధీ సాధింపబడలేదని నేడు లోకసభలో రైల్వేల మంత్రి అగ్జీవన్ రాం తెలిపారు. ఇంత వరకు ప్రభుత్వం ఎట్టి తుది నిర్ణయాన్ని తీసుకోలేదని వీరన్నారు

మత, భాషాతత్వాలపట్ల అప్రమత్తత

అవసరమని శ్రీ సంజీవరెడ్డి హెచ్చరిక

కాలికట్, ఆగస్టు 11

మతపాఠికత, భాషావాదన నేడు దేశాన్ని యెదుర్కొనుచున్న రెండు ముఖ్యసమస్యలని, మనము అప్రమత్తులమై మెలగకున్న తిరిగి దేశం విచ్ఛిన్నముకాక తప్పదని, అందుకే యీ రెండు విధాలైన తత్వాలకు స్వస్తి చెప్పి ప్రజల్లో ఐక్యతను సాధించుటకు యత్నించాలని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి నిన్న యిచట హెచ్చరించారు.

ఒక కార్యకర్తల సమావేశంలో మాట్లాడుచు భాషా విషయంలో అస్సాంలోను మత విషయమై జబల్‌పూర్‌లోను యీమధ్య సంభవించిన దుస్సంఘటనలు అతత్వాలెంతదారుణమైనవో ఋజువు చేశాయని ఆయన అన్నారు.

మనలో ఐకమత్యం లేకున్న మనలను మనమే నాశనం చేసుకొని దేశాన్ని పనికిమాలినదానిగాతయారు చేసుకునే ప్రమాదముందని రెడ్డిగారన్నారు.

రాష్ట్రపు ఉక్కు అవసరాలు

శాసన సభలో వివరణ

హైదరాబాద్, ఆగస్టు 11

నేడు రాష్ట్ర శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆంధ్రప్రదేశ్‌కుగల ఉక్కు అవసరాలు వివరింపబడినవి.

1960 – 61 తొలి అర్ధభాగములో ప్రభుత్వ అభివృద్ధి పథకాలకు వ్యవసాయేతర మరియు ఉక్కు సామాగ్రి తయారికి 40 వేల టన్నుల ఉక్కు కావలసి ఉండగా ఆ సంవత్సరపు రెండవ అర్ధభాగంలో 65 వేల టన్నులు కావలసి ఉండెను.

వ్యవసాయ పనులకై కావలసిన మొత్తం కోటా 1960 – 61 సంవత్సరానికి 12500 బ్రిటిష్ టన్నులు 12500 మెట్రిక్ టన్నులు.

ఈ అవసరాలకు తగ్గట్టు కేంద్ర ప్రభుత్వం మంజూరీ ఇచ్చినా ఉక్కు సరఫరా పూర్తిగా జరుగలేదని సరఫరా అనేది నిరంతరం కొనసాగుతూ ఉంటుందని తెలుపబడినది.

కాంగోకు లక్షకు పైగా అంగోలా కాందిశీకులు

లియోపాల్డువిల్, ఆగస్టు 11

అంగోలా కాందిశీకులు ఒకలక్షకు పైగా కాంగోకు వలస వెళ్ళుచున్నారని, వారికి అంతర్జాతీయ రెడ్‌క్రాస్ నుండి సహాయం లభించుచున్నదని ఐక్యరాజ్యసమితి ఏర్పాటు చేసిన అంగోలా విచారణాసంఘాధ్యక్షులు, ఫిన్నిష్, రాయబారి రాల్ఫ్ ఎంకెల్ నిన్న ఇచట విలేఖరులకు చెప్పారు ఫిన్నిష్ సూడాన్, డహోమీ ప్రతినిధులతోకూడిన యీ సంఘము యిచటి నుండి అంగోలా పరిస్థితినిగూర్చి సమాచారాన్ని సేకరిస్తున్నది. పోర్చుగీసు కాలనీని దర్శించుటకు యిది అనుమతింప బడలేదు.

దాద్రా నాగర్ హవేలీల లీనీకరణ

లోకసభలో రెండుబిల్లుల ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఆగస్టు 11

విముక్తం చేయబడిన పోర్చుగల్ ప్రాంతాలు దాద్రా నాగర్ హవేలీల భారతదేశములో సంలీనం చేయడానికి వానిపరిపాలనకు సంబంధించిన రెండు బిల్లులు నేడు లోకసభలో ప్రతిపాదింపబడినవి. వీనిని వచ్చేవారం సభ ఆమోదించగలదు.

ఈ రెండు ప్రాంతాలు బిల్లుప్రవేశపెట్టబడిన నాటినుండే భారతదేశములోని ఏడవ కేంద్ర పరిపాలిత ప్రాంతంగా పరిగణనకు తీసుకోబడుతాయి.

విదేశాంగ వ్యవహారాల ఉపమంత్రిణి శ్రీమతి లక్ష్మీమేనన్ సభ్యుల హర్షధ్వానాల మధ్య ఈ రెండు బిల్లులసభలో ప్రతిపాదించినది. ఇందులో ఒకటి కేంద్ర పరిపాలిత ప్రాంతాలలో వీనిని చేర్చుటకయి రాజ్యాంగాన్ని సవరించుటకు ఉద్దేశించిన బిల్లు, రెండవది ఈ ప్రాంతాలకు పార్లమెంటులో ప్రాతినిధ్యాన్ని ఇచ్చుటకు వాని పరిపాలనకు సంబంధించినది.

బోజుడీ ఆంధ్ర సంస్థకు పుస్తకాల విరాళం

శ్రీ అయ్యదేవర వారిచే

హైదరాబాద్, ఆగస్టు 11

బీహారు రాష్ట్రమునకు చెందిన ధన్‌బాద్ జిల్లా బోజుడీ ఆంధ్ర విజ్ఞాన సమితి కార్యదర్శి శ్రీ సూరిశెట్టి అప్పారావు నాయుడు యీనెల 8వ శాసనసభాపతి పద్మభూషణ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు వంతులు గారిని ఇక్కడ కలుసుకొని రాష్ట్రేతర రాంధ్రుల సమస్యలను గురించి వివరించారు. శ్రీ వంతులుగారు శ్రీ అప్పారావు నాయుడు చెప్పిన వివరాలను విని తాము శక్తికొలది సహకరించగలమని చెప్పినట్లు తెలుస్తున్నది. సమితి కార్యదర్శికి శ్రీవంతులుగారు తాము రచించిన రచనలను యిచ్చి వాటిని సంస్థకు అందజేయవలసిందనికోరారు.

రాష్ట్రంలో మద్య నిషేధం అమలు

బోర్డు నిర్మాణానికి ప్రభుత్వ యోచన

హైదరాబాదు, ఆగస్టు 11

ఎగుమతి దిగుమతి జ్యాంకు నుండి లభించిన అప్పు నుండి రు. 50 లక్షల విలువచేసే యంత్రసామగ్రిని నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్రవ్యకం వసులకై తెప్పించుకోవడానికై భారత ప్రభుత్వం మంజూరు చేసిందని రాష్ట్ర శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు తెలిపారు.

వ్రాత మూలకంగా తెలిపిన సమాధానంలో వీరు ఆ యంత్ర సామాగ్రి వర్తమాన సంవత్సరంలోనే చేరగలదని సూచించారు.

రాష్ట్రంలో మద్యనిషేధం అమలు కయి బిహార్ బొంబాయి రాష్ట్రాలలో ఉన్నట్టి బోర్డుల ఏర్పాటు కు ప్రభుత్వం ఆలోచిస్తున్నదని త్వరలోనే ఈ విషయమయి నిర్ణయం తీసుకోబడగలదని తెలిపారు.

అసెంబ్లీలో ప్రశ్నలకు తెలుగులోనే జవాబులు

మంత్రులకు సభాపతి సలహా

హైదరాబాదు, ఆగస్టు 11

ఆసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయములో సభ్యుల ప్రశ్నలకు మంత్రులు తెలుగులోనే జవాబులు చెప్పాలని ప్రస్తుత మిది వారికి కలిగించే పక్షంలో కనీసం యికముందు నుంచి అయినా ఆ విధానం అమలుజరుగునట్లు చూడాలని శాసన సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారు ప్రభుత్వానికి సలహా యిచ్చారు.

ఆసెంబ్లీ సభ్యులలో చాల మందికి ఆంగ్లభాషలో పూర్తి పరిచయంలేకపోవడాన వారి ప్రశ్నలకు మంత్రులు ఆంగ్లంలో యిచ్చే సమాధానాలను వారు సరిగా అర్థము చేసుకోలేని స్థితిలో వున్నారని ఆయన అన్నారు.

విద్యా మంత్రి శ్రీ ఎన్. బి. పి. పట్టాభిరామారావు. ఈ సందర్భంలో తగు చర్యలు సాధ్యమైనంత త్వరలో తీసుకోబడతాయని సభాపతికి హామీ యిచ్చారు.

మద్రాసు పాఠశాల విద్యార్థులకు అమెరికన్ పాలపొడి

మద్రాసు, ఆగస్టు 11

మద్రాసు పాఠశాల మధ్యాహ్న భోజనము కార్యక్రమంలో ఉపయోగించేటందుకు అమెరికన్ పాలపొడి రేపు కిత్తాను ఆగస్టు 18 వ తేదీ ఆదివారమువాడు అమెరికా రాయబారి శ్రీజాన్ కెనెత్ గాల్ బ్రెత్ అందజేస్తారు.

అమెరికా శాంతి కోసము-ఆహారము కార్యక్రమము క్రింద కేర్ సంస్థ ద్వారా విరాళముగా ఇవ్వబడిన 48,00,000 పౌన్లు పాలపొడిని పుచ్చుకొనే ఉత్సవము మద్రాసు హార్బరులో ఆ పాలపొడిని తెచ్చిన నౌక ఎస్. ఎస్. "లోవిండ్" లో జరుగుతుంది.

ఈ పథకం సుమారు 5 లక్షలమంది మద్రాసు పాఠశాలల విద్యార్థులకు ఆహారముగా ఇచ్చేటందుకు కేటాయించిన 20 లక్షల డాలర్ల అమెరికన్ వస్తువులలో ఈ పాలపొడి మొదటి కిత్తాగా దిగుమతి అవుతున్నది. మద్రాసు ఆర్థిక, విద్యా మంత్రి శ్రీ వి. సుబ్రహ్మణ్యం గత జూన్ నెలలో అమెరికా రాజధాని నగరము వాషింగ్టన్ సందర్శించి నప్పుడు ఈ ఆహార సహాయాన్ని గురించిన ప్రకటన జరిగింది.

వర్యటనానంతరము శ్రీ సుబ్రహ్మణ్యం గురువారము నాడు మద్రాసు తిరిగి రాగలరని ఆదివారము వాడు జరిగే ఆ ఉత్సవములో పాల్గొనగలరని ఆశిస్తున్నారు.

రాయబారి గాల్ బ్రెత్ శనివారం సాయంత్రము ప్రత్యేక విమానంలో మద్రాసువచ్చి, ఆదివారము మధ్యాహ్నము ఢిల్లికి వెళ్ళుతారు.

.....

చేర్యాలయువక్ సమాజ్ ప్రారంభోత్సవం

జనగామ, ఆగస్టు 11

చేర్యాలగ్రామంలో ఈ నెలలో 13 వ తేదీ ఉదయం యువక్ సమాజ్ ప్రారంభోత్సవము శ్రీ అవ్వల్ నారాయణ (నిష్కామ కళాకేంద్ర వ్యవస్థాపకులు) చే జరుపబడినది. తర్వాత శ్రీ చందా యాదగిరి అధ్యక్షతన సమావేశము జరిగెను. సమాజ్ అధ్యక్షులు శ్రీ ఉప్పల అంజనేయులు తమ స్వాగతోపన్యాసములో సమాజ్ ఉద్దేశ్యములు నియమావళిని చదివి వినిపించిరి. శ్రీ అవ్వలీ నారాయణ తమ ప్రారంభోపన్యాసములో యువకుల నుద్దేశించి ఉత్సాహముతో కార్యక్రమమును నెరవేర్చవలయు నని, సానపెట్టనిదే వజ్రమైనను ప్రకాశింపదనియు దానికి కార్కాణముగా భారత కథా ప్రామాణికమును చూపించిరి. తర్వాత ఆలేరు యువజన సంఘ ఉపాధ్యక్షులు సర్వశ్రీ బి. కె. మూర్తి, సి. హెచ్. కాశాజీ, కూరపాటి నర్సయ్య, ఉప్పల లింగయ్య, కె. వి. యస్. ఆచార్యులు, టి. రాములు, కె. నుల్లా రెడ్డి, టి. కాశాభాస్కర్ గారలు సమాజ్ ఆవశ్యకతను గురించి వివరించారు. అధ్యక్షోపన్యాసములో శ్రీ యాదగిరి యువకులను మంచి మార్గములో నడిపించ వలయుననియు, వివిధ రంగాలలో గ్రామ పురోభివృద్ధికి తోడ్పడవలయుననియు సమాజ్ నియమావళ్యనుసారమున నడచుకొనినచో దీనికి మంచి భవిష్యత్తు కలదనియు, అందుకు సమాజ్ సభ్యులకు పుర ప్రముఖులు సహకరించవలెనని కోరిరి. శ్రీ కె. బి. పతి వందనములతో సమావేశము ముగిసెను. రాత్రికి కాపూజీ బుర్రకథ దళముచే పంచవర్ష ప్రణాళిక శీర్షికపై బుర్రకథా కార్యక్రమము జరిగెను.

బొగ్గుఉత్పత్తి విస్తృతికై 35 మిలియన్ డాలర్ల ప్రపంచ బ్యాంకు సహాయం

వాషింగ్టన్, ఆగస్టు 11

భారత దేశం ప్రయివేట్ బొగ్గుగనుల పరిశ్రమ విస్తృతికై 35 మిలియన్ డాలర్ల సహాయాన్నందజేయుటకు ప్రపంచ బ్యాంకు నిర్ణయించింది.

తృతీయప్రణాళిక పరిశ్రమల లక్ష్యాలను సాధించుటకు భారతదేశం వార్షిక బొగ్గు ఉత్పత్తిని 80 శాతం పైగా పెంచాల్సి యుంటుంది వార్షిక బొగ్గు ఉత్పత్తిని 44 మిలియన్ల నుండి 61 మిలియన్ టన్నులకు పెంచేందుకై ప్రస్తుతమున్న సౌకర్యాలను ప్రయివేటు కంపెనీలు విస్తరించుట కుద్దేశించినవి. అందు కవసరమగు విదేశీ యంత్రాలదిగుమతికై ప్రపంచబ్యాంకు విదేశీమారకద్రవ్యాన్ని లభింపజేస్తుంది

టార్పాలిన్స్
వర్షాకాల భద్రతకు లభించగలవు.
DAISY TRADING CORPORATION,
Post Box No. 3185,
BOMBAY- 3,
Gram: 'Prooftalp',
Tel. C/o. 20757

గోలకొండపత్రిక
ఫోన్. నెం. 35280
12 ఆగస్టు 1961
శని వారము

"జ్ఞానము గేవల కృపజ్ఞానికి నుపదేశ విధిం
బ్రజనితము సేయంగా
నదిసకలధరిత్రీ
దానంబునకంటె
నధికతరఫలదమగున్."

— భారతము (శాంతి)

రైలు ప్రమాదాలు

లోకసభలో ఒక సభ్యుడడిగిన ప్రశ్నకు రైల్వే శాఖ డిప్యూటీ మంత్రి గారు యిచ్చిన సమాధానములో జనవరి నుండి జూన్ నెల వరకు అనగా ఆరు నెలలలో జరిగిన రైలు ప్రమాదాలను గూర్చిన వివరాలు తెలిపియున్నారు. ఈ వివరాలు పత్రికలలో ప్రకటితమైనవి. కొంతకాలము నుండి దేశములో రైల్వే ప్రమాదాల సంఖ్య తగ్గినదని విశ్వసించినవారికి, యీ వివరాలు ఆశాభంగము కలిగించినవి. ఎన్ని విమర్శలు జరిగినప్పటికిని, రైల్వే పరిపాలన తగినంతగా అభివృద్ధి చెందుటలేదని యీ వివరాలు ఋజువు చేయుచున్నవి. రైల్వే బడ్జెటుపై జరిగిన చర్చ సందర్భములో యీ విషయమై అవసరమైన కట్టుదిట్టాలను గావించగలమని రైల్వే మంత్రిగారు వాగ్దానము చేసియుండిరి. కాని ఆ వాగ్దానము సరిగా అమలు జరిగినట్లు కనుపించుట లేదు.

రైల్వే డిప్యూటీ మంత్రిగారు లోకసభకు అందజేసిన సమాచారము ప్రకారము జనవరి నుండి జూన్ వరకు అనగా ఆరు నెలల వ్యవధిలో రైల్వే ప్రమాదాలు దుస్సంఘటనల కారణముగా మొత్తము యేబది యేడుగురు చనిపోయినట్లు వెల్లడి యగుచున్నది. వీరు గాక మరొక నాలుగునూర్ల పదముగ్గురు యీ ప్రమాదాలలో గాయపడినారు. ఈసంఖ్య విషాదకరముగా నున్నదని స్పష్టమగుచున్నది. ఈ ఆరు నెలలలో మొత్తము తొమ్మిది నూర్లకు పైగా రైలు ప్రమాదాలు జరిగినవి. ఇందులో రైళ్ళు డీకొనిన సంఘటనలు యేబదియారు; పట్టాలు తప్పిన సంఘటనలు, ఆరు నూర్ల నలుబదియెనిమిది; అగ్ని ప్రమాదాలు రెండునూర్ల తొమ్మిది. ఈ వివరాలవలన రైల్వేశాఖలోని అసమర్థత మరియు అశ్రద్ధ వెల్లడి యగుచున్నవి. వీనిని తొలగించి, రైల్వే పరిపాలన యొక్క సమర్థతను అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకత కలదు. ఇంత యెక్కువ సంఖ్యలో యీ ప్రమాదాలు యెందుకు జరుగుచున్నవో, గత అనుభవము దృష్ట్యా రైల్వే ప్రమాదాల నివారణకై యేమి చర్యలు తీసికొనబడినవో, ఆ చర్యలు యెంతవరకు విజయప్రదములైనవో రైల్వే మంత్రిగారు వివరించిన బాగుండెడిది. ఏమైనప్పటికిని రైల్వే ప్రమాదాలను తగ్గించుటలో యింతవరకు రైల్వేశాఖ తగు విజయమును సాధించలేక పోయినదని వెల్లడి యగుచున్నది.

ఈ ప్రకటనలోని వివరాలను గమనించినపుడు రైళ్ళు డీకొనిన సంఘటనలు తూర్పు రైల్వేలో యెక్కువగా నున్నవనియు, పట్టా తప్పిన సంఘటనలు మధ్య మరియు దక్షిణ రైల్వేలో యెక్కువగా నున్నవనియు వెల్లడి యగుచున్నది. ఈ రెండు రైల్వే శాఖ విభాగాలలో అవసరమైన మార్పులు గావించి, ప్రమాదాల నివారణకు కావలసిన కట్టుబాటులను చేయవలసియుండును. ఈ రైల్వే ప్రమాదాలను నివారించుటకు శాశ్వత చర్యలను తీసికొనుట జరుగుచున్నదని యీ సందర్భమున రైల్వే డిప్యూటీ మంత్రిగారు హామీ నిచ్చియున్నారు. ఈ విషయములో యెటువంటి ప్రమత్తత, అజాగ్రత్త మరియు అశ్రద్ధలు జరుగుట సమంజసము కాజాలదు. రైల్వేశాఖ ఉద్దేశించిన శాశ్వత చర్యలు తక్షణమే తీసికొనుట జరుగగలదని ఆశించుచున్నాము.

వానకాలము యింకను రెండు నెలలమట్టుకు ఉండగలదు. దేశములో వరదల వలన జరుగుచున్న కష్టనష్టాలు అందరికి తెలిసియే యున్నవి. అందుచేత వర్షాకాలములో రైల్వే ప్రమాదాల నివారణను గూర్చి ప్రత్యేక శ్రద్ధను తీసికొనవలసియుండును. ఈ కాలములో రైల్వే ప్రయాణాలను గావించువారు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని పోవుచుందురు. గడచిన సంవత్సరాలలో వంతెనలు తెగిపోవుటవలన జరిగిన దుస్సంఘటనలు అందరికి తెలిసియే యున్నవి. ఇప్పుడు ఆ సంఘటనల వివరాలను తలచుకొనినచో ఒడలు జలదరించుచుండును. ఇటువంటి సంఘటనలు పునరావృత్తము కాకుండునట్లుగా గట్టి యేర్పాటులు కట్టుదిట్టాలు చేయవలసిన బాధ్యత రైల్వేశాఖ మీద కలదని యీ సందర్భమున ఉద్ఘాటించవలసి యున్నది.

సిక్కు గురుద్వారాలో నిరాహారదీక్షలపై నిషేధం

అమృత్సర్, ఆగస్టు 11

సిక్కు గురుద్వారాల న్యాయాధికారుల సంఘ సభ్యులు ముగ్గురిలో యిద్దరు అమృత్ సర్ లోని దర్బార్ సాహెబ్ గురుద్వారాలేకగుర్తింపబడిన ఇతర సిక్కు గురుద్వారాల్లో మాస్టర్ తారాసింగ్ ఆగస్టు 22 వరకు నిరాహారదీక్ష పూనకుండా ఆదేశించారు. పంజాబీసూబా సాధనకై ఆగస్టు 15 నుండి ఆమరణ దీక్ష నారంభిస్తానని తారాసింగ్ ప్రకటించి యుండెను.

...—

ఉప్పుసెస్సు [సవరణ] బిల్లు

లోక్ సభ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 11

ఉప్పుసెస్సు (సవరణ) బిల్లుకు నిన్న లోక్ సభ ఆమోదం తెలిపింది. ప్రభుత్వ ఫ్యాక్టరీలలో ఉత్పత్తి చేయబడిన ఉప్పుపై విధి పడు సెస్సును ప్రయివేటు ఉత్పత్తిదారులు చెల్లించు సెస్సుతో సమానముగాచేయుటకు ఈ బిల్లు ఉద్దేశించబడింది. ఈ బిల్లు ప్రకారం 40 కిలోగ్రాంలకు 14 నయాపైసల సెస్సు విధింపబడుతుంది.

ఈ నెల 24 న హంగరీ ప్రధాని రాక

న్యూఢిల్లీ, ఆగస్టు 11

హంగరీ ప్రధాని డా॥ మున్నిచ్ ఈ నెల చివరి వారంలో 3 రోజులకై ఇచటికి వస్తున్నారు. ఆయన సతీమణి ఇతర 7 గురు వ్యక్తులతోకూడి 24న రాజధానికి చేరుకుంటారు. తిరిగి ఆగస్టు 27న హంగరీకి వెళ్తారు.

ప్రణాళికను చురుకుదనముగా సకాలంలో అమలు జరుపుట

పరిపాలన కార్యకలాపాల ముఖ్యలక్ష్యమని లోకసభలో ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 11

"ప్రణాళికను చురుకుగా సకాలములో అమలు జరపడమే నేటి పరిపాలనా కార్యకలాపాల ముఖ్యలక్ష్యము. ఆయా పనుల మీద ప్రభుత్వోద్యోగుల వద్దకు వచ్చే ప్రజలకై ఉద్యోగులు అధికార గర్వము చూపకుండా చేయడానికీ, మర్యాద మన్ననలు అలవడజేయడానికీ ఒక కార్యక్రమము అమలు జరుపబడుతుంది. ప్రజలకు అవసరమైన సమాచారము అంతా అందజేయడానికీ ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు అందజేసే విజ్ఞప్తులను, దరఖాస్తులను పరిశీలించే విషయములో వాటిని పైసలా జేయడానికి కొన్ని గడువులను నిర్ణయించి, వాటిని అందరికీ తెలిసేట్టు సంకల్పించబడింది" అని ప్రధాని శ్రీ నెహ్రూ నిన్న లోకసభలో వివరించారు.

పరిపాలనను పటిష్ఠమొనరించే విషయమై తీసుకోదలిచిన చర్యల్ని గురించి నిన్న 7గురు సభ్యులు అడిగిన ప్రశ్నకు జవాబుగా ప్రధాని శ్రీ నెహ్రూ ప్లానింగు కమిషన్ సూచనలపై మంత్రిమండలి నిర్ణయాల సంగ్రహ ప్రకటనను సభలో ప్రవేశపెట్టారు.

పాలక వ్యవహారాల పరిశీలన సంఘం

పాలక వ్యవస్థా సంబంధమైన సమస్యలకుచెందిన వివిధప్రతిపాదనలను మంత్రిమండలి పరిశీలించి, పాలక సామర్థ్యాన్ని పెంపొందించడానికి నిరంతర బాధ్యతగల పాలక వ్యవహారాల సంఘాన్ని నెలకొల్పడానికి నిర్ణయించినదని కేంద్ర మంత్రిమండలి కార్యదర్శి కాలయం ఒక ప్రకటనలో తెలియచేసింది. వివిధ మంత్రిత్వశాఖలూ, కార్యనిర్వహణ నిబంధనలమేరకు, ప్రస్తుతము నిర్వహిస్తున్న విధి బాధ్యతలను ఈసంఘానికి అప్పగించాలన్న ఉద్దేశ్యము లేదు. పరిపాలనా సామర్థ్యపు ప్రమాణాలను పెంపొందించడానికి ప్రభుత్వము తడవ తడవకూ చేసే నిర్ణయాలను అమలు పరచడములో సహాయము చేయడం, సరిగా అమలు జరుగుతున్నదీ లేనిదీ కనిపెట్టడము ఈ సంఘము యొక్క ప్రత్యేక బాధ్యతలు. ప్రస్తుతమున్న కేంద్ర పొదుపు సంస్థ రద్దు చేయబడుతుంది. ఈ సంఘం దాని స్థానములో, పాలక మంత్రిత్వశాఖలకూ ప్రత్యేక పునర్వ్యవస్థీకరణ యూనిటుకు వచ్చే విభేదాలను పరిష్కరిస్తుంది. ఈ సంఘము తడవ తడవకూ మంత్రిమండలికి నివేదికలను సమర్పిస్తుంది.

ఈ పాలక వ్యవహారాల సంఘంలో ఈ క్రింది వారున్నారు: శ్రీ విష్ణు సాహే (మంత్రిమండలి కార్యదర్శి అధ్యక్షుడు). శ్రీ బి. యన్. ఝా (కేంద్ర దేశీయాంగ మంత్రిత్వ శాఖ కార్యదర్శి). శ్రీ యస్. యస్. ఖేరా (గనులు, ఇంధనాలశాఖ కార్యదర్శి). శ్రీ యస్. భూతలింగం (కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖలో వ్యయశాఖ కార్యదర్శి). శ్రీ యస్. రంగనాథన్ (కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖ కార్యదర్శి). శ్రీ యల్. పి. సింగ్ (దేశీయాంగ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి). శ్రీ తార్లోక్ సింగ్ (ప్రణాళికా రచనా సంఘము అదనపు కార్యదర్శి). శ్రీ ఇందర్జిత్ సింగ్ (వ్యవసీకరణ, విధానాల శాఖ డైరెక్టరు, కార్యదర్శి).

మంత్రిమండలి తీసుకున్న నిర్ణయాల ప్రకారము మంత్రిత్వశాఖలు అన్నీ ఒకే రకమైన వ్యవస్థకు కట్టుబడి ఉండాలనే నియమమేమి ఉండదు. మంత్రిత్వశాఖలు విధానము, స్థూలముగా పర్యవేక్షణ, ప్రమాణాల పాటింపు వీటికి సంబంధించిన వ్యవహారాలలో మాత్రమే జోక్యము పెట్టుకోవాలి. అందువల్ల నిర్వహణ సంస్థలను బలపరచి, ఇతోధిక బాధ్యతలను అప్పగించాలి.

ఇప్పుడు ఆమోదించిన పథకాన్ని ముందుగా వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖ, రేడియో సమాచార మంత్రిత్వశాఖ, సమాజాభివృద్ధి సహకార మంత్రిత్వశాఖ, ఆహారశాఖల్లో అమలు జరిపి చూస్తారు.

ఈ పథకములోని ముఖ్యాంశాలు ఇవి:- (1). ఆర్థిక మంత్రిత్వ శాఖ పాలక మంత్రిత్వశాఖ కలిసి బడ్జెటుకు ముందు తీవ్రముగా పరిశీలన జరపడము. (2). ఆర్థికాధికారాలను మంత్రిత్వ శాఖలకు ఉదారముగా అప్పగింతపెట్టి, ముఖ్య విషయాలపై తప్ప బడ్జెటు అనంతర కాలములో ఆర్థిక మంత్రిత్వశాఖకు ప్రమేయం లేకుండా చేయడము. (3). నమూనా తణిఖీలు, అడపాదడపా నివేదికలు పంపడము పద్ధతిద్వారా ముఖ్యమైన ఆర్థిక విషయాలపై ఆర్థిక మంత్రిత్వ శాఖ కంట్రోలును నిర్వహించవలసి ఉంటుంది. (4). సెక్షన్ ఆఫీసర్లూ, ఆ హోదాలోపు నిబ్బందిపై దేశీయ వ్యవహార మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న కంట్రోలరును ఆయా మంత్రిత్వ శాఖలకు బదిలీ చేయాలి. (5). కీలక పదవులలో ఉండే ఉద్యోగులను వారు సాధించవలసిన ఫలితాలను సాధించి చూడడానికి వీలుగా కనీసము 5 ఏళ్ళపాటు ఆయా పదవులలోనే ఉంచాలి. (6). కమిటీలు, గ్రూపులు, సమావేశాల పద్ధతి బాగా తగ్గించివేయాలి. (7). ప్రాజెక్టులను సాంకేతికముగా రూపొందించడము, వాటి కార్యక్రమ రచన, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు తగినంత సమర్థవంతముగా ఉండేట్టు చూడాలి. (నాల్గవ ప్రణాళికకు సంబంధించిన ప్లానింగు ఇంచుమించు వెంటనే ప్రారంభించాలనీ వచ్చేవి ఏళ్ళలో నాలుగవ ప్రణాళికా ప్రాజెక్టులకు సంబంధించిన పరిశీలనలను పూర్తిచేయగలందులకయి ఒక సమగ్రమైన టైం టేబులునురూపొందించాలనీ,సూచించబడింది. (8). దక్షత సమర్థత లేని ఉద్యోగులూ, ఎవరి విషయములో రుజుత్వము విషయమై అనుమానానికి గట్టిగా ఆస్కారము ఏర్పడుతుందో అట్టి ఉద్యోగులు ఎవరెవరు ఉన్నదీ నిర్ణయించడానికి ప్రతి మంత్రిత్వశాఖలో ఒక చిన్న సంఘాన్ని నియమిస్తారు. దక్షత సమర్థతలేని ఉద్యోగులకు తగిన శిక్షణ, సెలవులు, ఇచ్చి మెరుగుపరచడానికి ప్రయత్నించడం జరుగుతోంది. 45-50 ఏళ్ళ మధ్య వయస్సుకలిగి అభివృద్ధికి ఎడం ఇవ్వని ఉద్యోగుల విషయములో, 25 ఏళ్ళ సర్వీసు పూర్తి అవడము లేదా 50ఏళ్ళ వయస్సు నిండడము యీ రెంటిలో ఏది ముందు జరిగితే అప్పుడు వారిని రిటైరు చేయించడము జరుగుతుంది. ఇందుకు తగిన విధముగా రిటైరుమెంటు నిబంధనలను సవరించడము అవుతుంది. రుజుత్వములేని ఉద్యోగుల విషయములో వేరే పద్ధతిలో వ్యవహరించడము జరుగుతుంది. (9). సర్వీసులో ఉన్న అన్ని తరహాల నిబ్బందికి పర్యవేక్షణ విధానాలలో రక్షణ అభివృద్ధి పరచబడుతుంది. (10). వ్యక్తిగత బాధ్యతలు అభివృద్ధి చేయడానికి శిక్షణ ఏర్పాట్లు చేస్తారు. (11). ఆచరణలో వున్న అవినీతి చర్యలూ, వాటికి పాల్పడే రకాల నిబ్బందీ, పరిస్థితి మెరుగు పరచడానికి తాను అమలు జరుపనున్న చర్యలూ సూచిస్తూ సాలుసరి రహస్య నివేదికను ముందుగానే ఆయా శాఖాధిపతులు తయారు చేయాలి. ఈ నివేదికను ఆయా మంత్రిత్వ శాఖ కార్యదర్శికి పంపాలి. అదే విధముగా ప్రత్యేక పోలీసు శాఖ వారు కూడా ఒక్కొక్క శాఖాధిపతి క్రింద గల నిబ్బందిలోని అవినీతి చర్యలను గురించి తమ అభిప్రాయాన్ని ఆయా మంత్రిత్వ శాఖకు రహస్యముగా పంపాలి. మంత్రిత్వశాఖ కార్యదర్శి ఆ రెండు నివేదికలనూ పరిశీలించి, ఖరారు కార్యక్రమాన్ని ఆమోదించి ఆయా శాఖాధిపతులకు పంపాలి. ఆ కార్యక్రమము అమలు గురించి తడవ తడవకూ ఆయన తెలుసుకుంటూ వుండాలి. (12). కేంద్ర మంత్రిత్వ శాఖలూ, రాష్ట్ర ప్రభుత్వాలూ పంపిన పరిశీలనాంశాలను ప్రణాళికా రచనా సంఘము పరిశీలించి, ఆ సంఘముతో సంప్రదింపులు జరిపే విధానాన్ని సులభతరము చేయడానికి నిర్ణయించింది. వ్యయము అంచనాలలోని తేడాలు నూటికి 10 వంతులు లేక ఒక కోటి రూపాయలు ఏది-తక్కువయితే అది-వున్నపక్షంలో ప్రణాళిక రచనా సంఘానికి తెలియజేయనవసరము లేదు. వార్షిక ప్రణాళికలను గురించిన చర్చలు ఎక్కువ ముఖ్యమైన ప్రాజెక్టులకు, కార్యక్రమాలకు మాత్రమే పరిమితమై వుంటాయి. కేంద్ర సహాయవిధానాలు లోగడే సులభతరం చేయబడ్డాయి. కేంద్ర అజమాయిషీక్రింద నిర్వహించబడే పథకాల జాబితా కొన్ని నిర్ణీత విధానాల మేరకు ధన సహాయం పొందే రాష్ట్ర ప్రణాళికలలోని పథకాల జాబితా చాలవరకూ తగ్గించబడింది. ఆ నిర్ణీత విధానాలు కూడా సడలించడం జరిగింది. రాష్ట్రాలలోని ప్రాజెక్టులు, కార్యక్రమాల ప్రగతికి సంబంధించిన నివేదికలు భారత ప్రభుత్వానికి చెందిన ఒక శాఖకే అంటే అమంత్రిత్వశాఖకే పంపాలనీ, అయితే ఆ నివేదికల నమూనా ఫారములు ప్రణాళికా రచనా సంఘంతో సంప్రదించి నిర్ణయించాలనీ, కేంద్రమంత్రిత్వ శాఖలు అమలు జరిపే పథకాలకు కూడా ఆ సూత్రం వర్తిస్తుందనీ ప్రకటించబడింది.

పైనపేర్కొన్న చర్యలన్నీ రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియ జేయబడ్డాయి. వాటిని అమలు జరపడంలో వీలైనంత సహాయం చేయడానికి భారత ప్రభుత్వము సిద్ధంగా వున్నది.

ఐక్యరాజ్యసమితి బడ్జెట్ లో భారత దేశం వాటా

వచ్చేమూడు సంవత్సరాల్లో దాదాపు 180 లక్షలు

న్యూఢిల్లీ, ఆగస్టు 11

వచ్చే మూడు సంవత్సరాల ఐక్యరాజ్య సమితి బడ్జెట్ లో 2.08 శాతం భారతదేశ భాగంగా నిర్ణయించబడిందని, గడచిన మూడు సంవత్సరాలకు 2.46 శాతం చెల్లించబడిందని నిన్న లోకసభలో ప్రధాని ఒక ప్రశ్నకు సమాధానముగా చెప్పారు.

వచ్చే మూడు సంవత్సరాలు ప్రతి సంవత్సరం దాదాపు రు. 60 లక్షలు భారత దేశం సమితికి యివ్వాల్సి యుంటుందని కూడ ఆయన తెలిపారు.

తూర్పుపాకిస్తాన్ లో భారతదేశానికి కంపబడు ప్రెస్ టెలిగ్రాంలను సెన్సార్ చేయుటను భారత ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలిస్తున్నదని, భారతదేశంలో మాత్రం అట్టి సెన్సార్ జరుగదని శ్రీ సాదత్ అలీఖాన్ మరో సభ్యునకు జవాబిచ్చారు.

చైనా-భారతీయ అధికారులు సరిహద్దు సమస్యపై జరిపిన చర్చల వల్ల భారతదేశవాదన పరిహరించబడిందని ఋజువు చేయబడిందని శ్రీమతి లక్ష్మీ మీనన్ యింకొక సభ్యునకు సమాధాన మిచ్చింది.

ఫ్రాంస్‌కు వ్యతిరేకముగా రక్షణ చర్యలు

విధిగా తీసికోవాల్సి వస్తుందని భద్రతామండలి అధ్యక్షునకు వ్రాసినలేఖలో టునీషియా ప్రతినిధి హెచ్చరిక

న్యూయార్కు, ఆగస్టు 11

ఫ్రాన్స్ తన చర్యలను మానకుంటే అవసరమైన రక్షణ చర్యలు విధిగా తీసికోవాల్సి వస్తుందని టునీషియా నిన్న హెచ్చరించింది.

టునీషియా సమితి సభ్యుడు ఎమ్. మొగ్రిమ్ ఆగస్టు 9 తేదితో సమితి భద్రతా సంఘాధ్యక్షులు ఆర్మాండ్ బెరార్డు (ఫ్రాన్స్)కు వ్రాసిన లేఖలో యీ హెచ్చరిక చేయబడింది.

ఫ్రాన్స్ విమానాలు యేదో ఒక సాకుతో టునీషియాపై విహరించుట దానికి ఉద్రిక్తత కలిగించేలాగుంది ఇది యిలాగే కొనసాగినచో సమితి ఛార్టర్ లోని 51 వ సూత్రం ప్రకారము రక్షణచర్యలకు పూనుకోవాల్సి వస్తుందని ఆ లేఖలో తెలుపబడింది.

ఆగస్టు 6,7 తేదీల్లో ఫ్రాన్స్ విమానాలు టునీషియా వాయుపరిధినిఉల్లంఘించిన వివరాలను కూడ స్లేంతన జాబుతోపాటు భద్రతామండలి అధ్యక్షునకు అంపాడట.

ఆగస్టు 24 రాజ్యసభ సమావేశారంభం

న్యూఢిల్లీ, ఆగస్టు 11

భారతదేశంలో మరణశిక్షను రద్దు చేయుటకుద్దేశించబడిన అనధికార తీర్మానము ఆగస్టు 25 రాజ్యసభలో చర్చకు వస్తుంది. ఆగస్టు 24 నుండి రాజ్యసభ వర్షాకాల సమావేశమారంభమౌతుంది. వార్తా పత్రికల పరిశ్రమలో గుత్తాధిపత్యాధారధోరణిపై విచారణ జరుపుటకు కమిషన్‌ను నియమించాలని, వ్యక్తులఆదాయంపై పరిమితిని విధించాలనితోరు తీర్మానాలు కూడ ఆ తర్వాత చర్చకు రాగలవు.

కుల, మత, వర్గవిభేదాలను కలిగించువారికి శిక్ష

శిక్షాస్మృతిని సవరించుటకు లోకసభలో బిల్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 11

మతపాటిక, విచ్ఛిన్నకరశక్తులను సమర్థవంతంగా అరికట్టేందుకై తీసుకోవలసిన చర్యలతో నిన్న లోకసభలో రెండుబిల్లులు ప్రవేశపెట్టబడినవి. ఈమధ్య దేశ వివిధ భాగాలలో మతపాటిక శక్తులు విపరీత కల్లోలాలను కలిగించినవిషయం సాతకులెరిగిందే.

వీటిలో ఒక బిల్లు భారత శిక్షాస్మృతిని సవరించుట కుద్దేశించబడింది. కుల, మత, జాతి, భాషా ప్రాతిపదికపై వివిధ వర్గాలమధ్య విభేదాలను రేకెత్తించుట లేక అందుకు ప్రయత్నించుటను ఒక నేరంగా పరిగణించుటకు యీ సవరణ తేబడింది. నేరారోపణ జరిగిన శిక్ష సంవత్సరాల కఠిన లేక సాధారణశిక్ష, లేక అపరాధ శుల్కం లేక రెండూ విధింపబడును. ప్రజాప్రతినిధుల చట్టమునకు మరో సవరణ ప్రతిపాదించబడ్డది. ఎన్నికల్లో జాతి, మత, భాషా, వర్గ తత్వాలను అవలంబించి ఓట్లను సంపాదించ ప్రయత్నించిన పైవిధంగానే శిక్షవిధించాలని ఈ సవరణ తలపెట్టనైనది. ఈ రెండవ సవరణ బిల్లులో కొన్ని ఎన్నికల నేరాలు, అవినీతి కూడ చేర్చబడినవి. ఈ నేరాలపై శిక్షింపబడిన వారు పార్లమెంటు లేక శాసనసభ సభ్యత్వానికి అనర్హులుగా పరిగణింపబడుతారు. ఓటుచేయుటకుకూడా వారికి హక్కు యుండదు.

కనీస వేతనాల సవరణ బిల్లు

నిన్న లోకసభ కనీస వేతనాల సవరణ బిల్లును రాజ్యసభ ఆమోదించిన రీతిలోనే ఆమోదించింది.

ఈమాసంలోనే భట్టాచార్య విచారణ

కరాచి, ఆగస్టు 10

గత ఏప్రిల్ 4 న భారతపాకిస్తాన్ సరిహద్దులో పాకిస్తాన్ పోలీసు చే అరెస్టు చేయబడిన కర్నల్ భట్టాచార్య యీ మాసంలోనే పైనిక న్యాయస్థానం చే విచారింపబడనుండని యిచటికి వర్తమానమందింది.

కమ్యూనల్ జి.ఓ.లోని అంశాలు వర్తింపు సమస్య

అసెంబ్లీలో విద్యామంత్రి వివరణ

హైదరాబాద్, ఆగస్టు 11

మహబూబ్‌నగర్ జిల్లా నాగర్‌కర్నూలు తాలూకాలోని బిజనపల్లి గ్రామంలో గాడుదులకుటకు తిరిగి కర్రికట్ట పోయించే కార్యక్రమం విషయంలో అవసరమైన చర్యలు తీసుకోబడ్డాయని రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి మహబూబ్ నగర్‌కు చెందిన శాసనసభ్యుడు, శ్రీ మహేంద్రనాథ్ నిన్న అసెంబ్లీలో ప్రభుత్వదృష్టికి తెచ్చిన ఒక తీర్మానానికి యిచ్చిన జవాబులో పేర్కొన్నారు. ఇంకా అసెంబ్లీలోనిస్వతంత్ర పార్టీ నాయకుడు గౌతు లచ్చన్న తెచ్చిన ఒక తీర్మానంలో విద్యా సంస్థలలో వెనుకబడ్డ జాతులవారికి ఇస్తున్న రిజర్వేషన్‌ల కోటాను పెంపు చేయలేదన్న అంశము ప్రస్తావించబడినది. ఇంకా దానిలో 1961 సంవత్సరపు కమ్యూనల్ జి.ఓ. కూడ గుర్తు చేయబడింది.

విద్యామంత్రి శ్రీ గౌతు లచ్చన్న తెచ్చిన తీర్మానానికి యిచ్చిన సమాధానంలో రిజర్వేషన్‌ల కోటాలు ప్రభుత్వం యేర్పాటు చేసినప్పటికి కొన్ని యిబ్బందుల కారణముగా వాటిని యీ సంవత్సరంలో పూర్తిగా అమలు పరచలేకపోవటం తటస్థించిందన్నారు.

కస్టమ్స్ అధికారులచేఢిల్లీలో 600 తులాల బంగారు 886 గడియారాల జప్తు,

న్యూఢిల్లీ, ఆగస్టు 10

600 తులాల బంగారము, 15 లక్షల విలువగల 886 చేతి గడియారాలను పాలం విమానాశ్రయంలో కేంద్ర కస్టమ్స్ అధికారులు స్వాధీనపరచుకున్నారు. హాంగ్ కాంగ్ నుండి యిచటికి వచ్చిన వ్యక్తినుండి యివి వశపరచుకోబడినవి.

సూట్ కేసులోని దొంగ పాకెట్లనుండి యీ వస్తువులు దొరికినాయట.

పయివేటు బొగ్గుగనుల విస్తరణకు ప్రపంచ బ్యాంకుఋణం

35 మిలియన్ డాలర్లు మంజూరు

న్యూఢిల్లీ, ఆగస్టు 11

భారత దేశములోని ప్రయివేటు బొగ్గుగనుల పరిశ్రమ ఉత్పత్తులను పెంపొందించేందుకు సహాయపడే నిమిత్తం ప్రపంచబ్యాంకు 35 మిలియన్ డాలర్ల ఋణాన్ని భారత దేశానికి ఇచ్చినట్లు ఆ బ్యాంక్ నిన్న ప్రకటించింది. భారతదేశపు తృతీయ ప్రణాళికలోని పారిశ్రామిక అభివృద్ధిలక్ష్యాలను సాధించడానికి సాలుసరి బొగ్గు ఉత్పత్తి ప్రస్తుతపు 54.6 మిలియన్ టన్నులనుంచి 1966 నాటికి 97 మిలియన్ టన్నులకు అంటే నూటికి 80 వంతులు పెంపొందవలసి వున్నది. ఈ అభివృద్ధి కార్యక్రమములో తమ వాటాగా ప్రయివేటు కంపెనీలు ప్రస్తుత సౌకర్యాలను విస్తృత పరచడం, కొత్తబొగ్గుగనులను పారంభించడం, బొగ్గుఉత్పత్తిని 44 మిలియన్ టన్నులను

శబ్దార్థ కల్పతరువు గ్రంథావిష్కరణ

డా॥ ఎస్. రాధాకృష్ణచే

బందరు, ఆగస్టు 11

బందరు పానమీ గ్రంథ ప్రచురణ సమితి వారిచే శ్రీ మామిడి వెంకటరత్నంగారిచే శతాబ్దికి పూర్వమే రచించబడి ఇప్పుడుదొరవారికాలములో వెంకటరత్నములు 1116 లు వరహాలు బహుమతిపొంది వారి ఇంగ్లీషు గ్రంథంటువునందు ఉదాహరించబడిన "శబ్దార్థ కల్పతరువు"ను భారత ఉపరాష్ట్రపతి భారత రాష్ట్రపతి వల్లాలో నున్న (ప్రస్తుతము) శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ పండితులవారిచే ఈ నెల 8 న బందరు శ్రీ లక్ష్మీనరసింహాసోమయాజి వైశ్య సమాజ భవనమున ఆవిష్కరణ మహోత్సవము జరిగినది.

గ్రంథ ఆవిష్కరణ మహోత్సవము చేయుచు డా॥ రాధాకృష్ణగారు యీ గ్రంథము ప్రూపుల దశలో జూచేశ చూడబడినది అనియు దానిపై అభిప్రాయము యిచ్చితిమని చెప్పారు.

రాధాకృష్ణ పండితులకు ప్రూపు స్టేజి పదమునకు సరిఅగు తెలుగు పదము దొరకలేదనియు, దానికి సరిఅయిన తెలుగు అర్థమును సభకు అధ్యక్షులు అయిన శ్రీ ఎస్.టి.జి. వరదాచార్యులుగారిని దీనిని గురించి అడుగగా ఆయన మౌనమును వహించిరి. సభకు హాజరుఅయిన కేంద్ర ప్రభుత్వ గృహవసతులు, నిర్మాణ సరఫరాశాఖల మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారు ఆంధ్ర ప్రభుత్వ విద్యాశాఖామాత్యులు అయిన శ్రీ ఎస్.బి పి. పట్టాభిరామారావు గారు కూడా మౌనమువహించిరి. గ్రంథము చాలా ముఖ్యమైనది అనియు, దానికి బాలా బిబువగలదు అనియు చెప్పిరి.

సమితివారు యిప్పటికి సుమారు 36,000 రూ. వసూలు చేసి ముద్రణ పూర్తిచేసిరి. శ్రీ శుద్ధ చైతన్యస్వామి వారు దాని ప్రచురణకు శ్రమించి ప్రచురించటం జరిగినది.

శ్రీ మోటమర్రి లక్ష్మీనారాయణ వందనములు తెలిపిరి. (స్వ. వి.)

మూడో ప్రణాళిక క్రింద 24 స్థిల పాలిటెక్నిక్‌లు

న్యూఢిల్లీ, ఆగస్టు 11

తృతీయ పంచవర్ష ప్రణాళికాకాలంలో దేశంలో ఆంధ్రప్రదేశ్, అస్సాము, బీహారు, గుజరాతు, కేరళ, మధ్యప్రదేశ్, మద్రాసు, మహారాష్ట్ర, మైసూరు, పంజాబ్, ఉత్తర ప్రదేశ్, పశ్చిమబెంగాలు, రాష్ట్రాలలోను ఢిల్లీలోను కేవలముగా స్త్రీల కొరకు 24 పాలిటెక్నిక్ పాఠశాలలు స్థాపించడానికి తలపెట్టబడిందని కేంద్ర ప్రభుత్వశాస్త్ర పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ లోక్‌సభలో తెలియజేశారు.

డా॥ శ్రీదేవి మృతికి సంతాప సభ

శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషానిలయంలో

హైదరాబాదు, ఆగస్టు 01

తెలుగు నవలా రచయిత్రి, స్వతంత్ర తెలుగు వార పత్రిక అసోసియేట్ ఎడిటర్ డా॥ పి. శ్రీదేవి మృతికి సంతాపము తెలుపుటకు యీ నెల 8 న శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషానిలయంలో శ్రీభాస్కర భట్ల కృష్ణారావు అధ్యక్షతన సానుభూతి సభ జరిగింది.

సభలో శ్రీమతిఇల్లిందలసరస్వతీదేవి, శ్రీ సాయనికృష్ణకుమారి డా శ్రీదేవి నవలా రచయిత్రిగాను, విమర్శకురాలుగానూచేసిన కృషినీ పేర్కొంటూ ఆమెకు జోహార్లు అర్పించారు శ్రీ కృష్ణకుమారి తమ ప్రసంగంలో డాక్టర్ శ్రీ దేవితో తమకు గల పరిచయాన్ని వివరించి ఆమె తన నవలలో పేర్కొన్న పాత్రలను గురించి ప్రస్తావించారు.

శ్రీ వేమూరి రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ డా॥ శ్రీదేవి ప్రముఖ దేశ సేవకులు శ్రీ గుళ్ళపల్లి నారాయణమూర్తిగారి కుమార్తెయని చెప్పి ఆయన దేశసేవకులే కాక మంచి రచయిత కావటము చేత ఆ అంశ యీ మె లోను ప్రతిబింబించిందన్నారు.

సభాధ్యక్షులు శ్రీ కృష్ణారావు డా॥ శ్రీదేవి అస్తమయం తెలుగు సారస్వతానికి తీరనిలోటని ఆమె రచనలు పాఠకులకు కానికి ఆణిముత్యాలుగా నిలిచిపోయాయని ఆ విధముగా శ్రీదేవి చిరస్మరణీయురాలు కాగలిగిందన్నారు.

శ్రీ పోతుకూచి సాంబశివరావు సభ ప్రారంభమయ్యే ముందు చేసిన ప్రసంగములో ఉత్తమస్థాయికి చెందిన రచనలను పాఠకులకు కానికి అందచేయగల ఉత్తమ రచయితలంతా అకాల మరణాలకు గురికావడము జరుగుతోందన్నారు. డా॥ శ్రీదేవి రచించిన రచనలు స్వల్పమైనప్పటికి వాటిలోని పాత్రలు ఉత్తమస్థాయికి చెంది వున్నాయని ఆయన అన్నారు.

సభలో వక్తలు ప్రసంగించిన మీదట డా॥ శ్రీదేవి మృతికి సంతాపము తెలుపుతూ సభికులు ఆమె కుటుంబానికి సానుభూతి తెలుపుతూ తీర్మానం చేశారు.

కరన్‌కోటలోముదిరాజ్ సంఘ సభ

హైదరాబాద్, ఆగస్టు 11

తాండూరు తాలూకా కరన్‌కోటలో స్థానిక ముదిరాజ్ సంఘ సమావేశం ఈ నెల 6న రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు శ్రీ ఎన్. పోచయ్య అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర సంఘ కార్యదర్శి శ్రీ కె. నారాయణరావు సభికుల నుద్దేశించి ప్రసంగించారు. తర్వాత శ్రీయుతులు ఎం. మాణిక్యరావు, బి. రాజారాం, బి. రామచంద్రయ్య, ఎ. రాజయ్య సమావేశంలో మాట్లాడారు.

మరో 11 ప్రాథమిక పాఠశాలల అప్‌గ్రేడ్

హైదరాబాదు జిల్లా పరిషత్తు అభ్యర్థనపై మంజూరి

హైదరాబాద్, ఆగస్టు 11

హైదరాబాద్ జిల్లా పరిషత్తు అభ్యర్థనను పురస్కరించుకొని, మరో 11 ప్రాథమిక పాఠశాలలను ఈ సంవత్సరంలో మాధ్యమిక పాఠశాలలుగా పైగ్రేడుకు పెంచడానికి ప్రభుత్వం మంజూరీ ఇచ్చింది. ఈ జిల్లాలో ఇది వరకే 12 ప్రాథమిక పాఠశాలలను మాధ్యమిక పాఠశాలలుగా ప్రభుత్వం పైగ్రేడుకు పెంచింది. లోగడ మంజూరుచేసిన 26 పాఠశాలలతోపాటు మరో 18 మాధ్యమిక, ఉన్నత పాఠశాలలలో కూడా పైతరగతులు తెరవడానికి ప్రభుత్వం మంజూరీ ఇచ్చింది.

నాల్గవ స్థాయీసంఘం సమావేశం జూలై 7వ తేదీన, రెండవ స్థాయీ సంఘం సమావేశం జూలై 10వ తేదీన, మూడవ స్థాయీ సంఘం సమావేశం జూలై 11వ తేదీన జరిగాయి.

జిల్లా సెలక్షన్ సంఘం జూలై 17, 18 వ తేదీలలో సమావేశమై 258 మంది అభ్యర్థులను సెకండరీ గ్రేడుఉపాధ్యాయుల ఉద్యోగాలకూ, 48 మంది అభ్యర్థులను ఇతర ఉద్యోగాలకు ఎన్నిక చేసింది.

నాల్గవ స్థాయీసంఘం, జూలై 7వ తేదీన జరిగిన సమావేశంలో 1961-62 సంవత్సరానికి స్థానికాభివృద్ధి పనుల క్రింద దిగువ పేర్కొన్న విధంగా బావుల తవ్వకాన్ని మంజూరు చేసింది:

రాజేంద్రనగర్ సమితి ప్రాంతంలో 3 బావులకై రు. 12,000 ఖర్చు అంచనా, మేడ్చల్ సమితి ప్రాంతంలో 6 బావులు రు. 12,000 ఖర్చు, వికారాబాదు సమితి ప్రాంతంలో 4 బావులకోసం రు. 10,800 ఖర్చు, పర్గి నాన్ బ్లాక్ ప్రాంతంలో 12 బావులకై రు. 30,000 అంచనా.

రెండు ప్రాథమిక పాఠశాల భవనాలకు ఈక్వలైజేషన్ ఫండు నుంచి రు. 19,000ల మొత్తం మంజూరైనది కూడా.

రెండవ స్థాయీసంఘం జూలై 10 న జరిగిన సమావేశంలో, తాండూరు తాలూకాలోని పెద్దమల్ లో గ్రామీణ పశుచికిత్సాశాలను తెరవడానికి, పర్గిలోని పశువైద్యశాలకు భవనం నిర్మించడానికి మంజూరీ ఇచ్చింది.

పరస్పర రవాణా ఒప్పందం

హైదరాబాద్, ఆగస్టు 11

ఒక రాష్ట్రంలో పన్ను చెల్లించి శాశ్వత పర్మిటు పొందిన బస్సులు, లారీలు మరొక రాష్ట్రంలో రవాణా వగైరా చేసిన యెడల బస్సులు, లారీల యజమానుల నుండి రవాణాచేసే రాష్ట్రంలో కూడా పన్ను చెల్లించాల్సిన అవసరంలేకుండా వుండేటట్లుగా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఒప్పందం జరిగింది ఇది 1961 జూలై 1వ తేదీ నుంచి అమలులోకి వచ్చింది.

తూర్పుజర్మనీ పౌరుల వలసకు కారణం

పోట్స్‌డం సంధిసూత్రాలను రష్యా ఉల్లంఘించటమే నట

బెర్లిన్, ఆగస్టు 11

పోట్స్‌డమ్ ఒడంబడికకు 16 సంవత్సరాలు నిండినవి. అంటే స్వేచ్ఛా ప్రజాస్వామిక ఎన్నికల ప్రాతిపదిక మీద జర్మన్ రాజకీయ వ్యవస్థా పునర్నిర్మాణానికి సోవియట్ రష్యా వాగ్దానంచేసి పదహారు సంవత్సరాల యిందన్నమాట.

సోవియట్ అధీనజర్మనీలో ఈ 16వ వార్షికోత్సవాన్ని లాంఛనముగాజరపటానికి ఎలాంటి ఏర్పాట్లూ జరగలేదు. ఆ ప్రాంతంలో ఈ ఉత్సవం జరపటం హాస్యాస్పదమనిపించు కొంటుంది కూడా.

రష్యాచేసిన వాగ్దానానికి ప్రతిఫలం పశ్చిమ జర్మనీకి నింతరంగా పారిపోతూ ఉండటం? ఈ పదహారుసంవత్సరాలలో 40 లక్షలకుపైగా తూర్పు జర్మన్ పౌరులు ఈ విధంగా పశ్చిమ జర్మనీకి పారిపోయారు. రష్యా ఇస్తానన్న స్వేచ్ఛ వోటింగు పద్ధతి అమలు జరపని ఫలితంగా తూర్పు జర్మనీ పౌరులు స్వేచ్ఛా జర్మన్ ప్రాంతానికి వలస పోవటానికి నిర్ణయించుకున్నారన్నమాట.

గత మాసంలోనే సుమారు36,000 మంది తూర్పు జర్మన్ పౌరులు పశ్చిమ బెర్లిన్, జర్మనీలలోకి పారిపోయారని అధికారులు అంచనా వేశారు. వీరిలో 30,000 మంది పశ్చిమ బెర్లిన్‌లో శరణార్థులుగా నమోదైనారు. తతిమ్మా 6,000 మంది నేరుగా పశ్చిమ జర్మనీ చేరుకున్నారు. 1958 లో తూర్పు జర్మనీలో కమ్యూనిస్టు వ్యతిరేక తిరుగుబాటు వచ్చింది మొదలు ఇంతవరకు ఒక్క మాసంలో 36,000 మంది శరణార్థులు పారిపోవటం అపూర్వమైన విషయం.

తూర్పుజర్మనీ ప్రభుత్వం క్రూరాతికూర చర్యలు తీసుకుంటున్నా శరణార్థుల వలస ఆగటంలేదు. గత రెండు వారాలలోనూ కమ్యూనిస్టు ప్రభుత్వం తూర్పుబెర్లిన్ దారులన్నింటిలోనూ గస్తీపోస్టులనులెక్కల్పింది. నగరంనుంచి పోయేరైళ్ళలో పోలీసు సిబ్బందిని ఉంచారు.

గూఢచారిపనిచేస్తున్నారనీ ప్రజలు పారిపోవడానికి తోడ్పడుతున్నారనీ ఇటీవల కమ్యూనిస్టు ప్రభుత్వం ఐదుగురు తూర్పు జర్మన్‌ల మీద నేరారోపణ చేసింది.

ఇంతకుముందు పౌరులు శరణార్థులుగా పారిపోవటం వల్ల ఏమాత్రము శ్రద్ధచూపని ఉల్‌బ్రైట్ కమ్యూనిస్టు ప్రభుత్వం ప్రజలు పారిపోవటం వలన కమ్యూనిస్టులజాబితాలను సాధించటానికి అవసరమయిన మనుష్యశక్తి కొరవడిపోతున్నదని తూర్పు జర్మన్‌లకు ఒకహెచ్చరిక చేసింది.

తూర్పు జర్మనీనుంచి పారిపోయిన శరణార్థుల పశ్చిమ జర్మనీలో విపరీతమైన ఖాళీలకు గురౌతున్నారనీ-నివాస కార్మికులుగా మార్చబడుతున్నారనీ, బలవంతంగా సైన్యంలో చేర్చబడుతున్నారనీ, ఆ డివిజ్లలను పడుపు వృత్తికి దింపుతున్నారనీ-అబద్ధాలను ప్రచారం చేస్తున్నారు.

ఈ విధంగా తూర్పుజర్మన్ పౌరులు పారిపోవటానికి ఒక ముఖ్యకారణం సోవియట్ రష్యాపోట్స్‌డమ్ ఒడంబడికను అమలు జరపక పోవటం.

1945 ఆగస్టున రష్యా, బ్రిటన్, అమెరికాలుసంతకాలుచేసిన ఈ ఒడంబడక ఆక్రమిత జర్మనీలో ఒకభాగంలో మాత్రమే అమలుజరుప బడింది.

ఈ ఒడంబడికలోని రెండు ముఖ్యసూత్రాలివి.

ఆక్రమణదేశాలుజర్మనీని ఒకే ఆర్థిక ప్రాంతంగా పరిగణించాలి.

ప్రజాస్వామిక విధానం ప్రకారం జర్మన్ రాజకీయ జీవితాన్ని పునరుద్ధరించటానికి చర్యలు తీసుకోవాలి.

ఈ ఒడంబడిక జరిగిన ఆరు మాసాలకే ఈ మొదటి సూత్రాన్ని రష్యా అర్థరహితం చేసివేసింది. తూర్పుజర్మనీ ఆర్థికవ్యవస్థ అణగారిపోయేట్లుచేసింది. భారీ మొత్తాలలో యుద్ధనష్టపరిహారాలను చెల్లింప జేసుకొన్నది రష్యా. పశ్చిమ జర్మనీపై వాణిజ్య నిర్బంధాలను విధించింది.

స్వేచ్ఛా ఎన్నికలు జరిపిస్తామనే మాస్కో చేసిన వాగ్దానం కూడా మాసిపోయింది. 1948 అక్టోబరులో తూర్పు బెర్లిన్‌లో నగర ఎన్నికలు జరపటానికి రష్యా అనుమతించింది. ఆ ఎన్నికల్లో కమ్యూనిస్టుపార్టీ చిత్తుగా ఓడిపోయింది. తూర్పుజర్మనీలో కూడా ఎన్నికలు జరిపితే అట్లాగే జరుగుతుందని తెలుసుకొన్నారు.

"స్వేచ్ఛా ఎన్నికల ద్వారా" జర్మనీ పునరేకీకరణ సమస్య పరిష్కారం కావాలని 1955 లో రష్యా అన్నది, అయితే అంతకుక్రితం సంవత్సరం ఒక పారిసోవియట్ అధికారి, తూర్పు జర్మనీలో స్వేచ్ఛా ఎన్నికలు జరిగితే కమ్యూనిస్టు ప్రయోజనాలు తారుమారు కాగలవనీ అందుకు "ఎవరూ అంగీకరించర"నీ చెప్పాడు.

కోడంగల్ తాలూకాలో గ్రంథాలయాల పరిస్థితి

మహబూబునగరం, ఆగస్టు 11

దాదాపు ఇరువది సంవత్సరాల క్రితం కోడంగల్ తాలూకాలోకొన్ని గ్రామాలలో నెలకొల్పబడిన గ్రంథాలయాల స్థితి ప్రస్తుతము అడుగువారు లేకపోవుటవలన గ్రంథములు చెదలపాలగుచున్నట్లుతెలిసినది. కొన్ని గ్రామాలలో వేలరూపాయాలతో నిర్మించబడిన గ్రంథాలయ భవనాలు కలవు సరియైన కార్యకర్తలు లేక వీటికి తాళములు వేయబడి లోపలగల గ్రంథములు చెదలపాలగుచున్నవి సర్పాఖాన్ పేట, హస్నాబాద, దౌల్తాబాద, కోస్గి, కోడంగల్ మొదలగు స్థళములలోగ్రంథాలయములపేరుతో భవనములు నిర్మింప బడినవి. కాని ఈ భవనాలు ప్రస్తుతము శాళము వేయబడినవి. కోడంగల్‌లోని గ్రంథాలయముమాత్రము రాత్రిపూటకగంట వరకు తెరువబడుచున్నది. ఈ గ్రంథాలయ నిర్వాహకులకు తగిన ప్రోత్సాహము లభించక పోవుటచే గ్రంథాలయ స్థితి రోజురోజుకు దిగజారిపోవుచున్నది, శాలూకా మొత్తములో పదిహేను గ్రంథాలయములున్నట్లు తెలిసినది. ఈ గ్రంథాలయాలన్నీ ఇంచుమించు పైపరిస్థితిలో నామమాత్రంగా నున్నవి. లోకల్ లైబ్రరీ అథారిటీ ప్రతినిధులు ప్రభుత్వముచేనామినేట్ చేయబడినప్పటికీ ఈప్రతినిధులు గ్రంథాలయముల పట్ల మూగప్రేక్షకుపట్టితమస్థానాన్ని రాజకీయ ప్రయోజనానికయి వినియోగించుట చాలా శోచనీయమని భావించబడుచున్నది.

వృత్తి నాటక సమాజాలకుప్రయాణపుగ్రాంట్లు

హైదరాబాదు, ఆగస్టు 11

భారతప్రభుత్వం యీ సంవత్సరం నుంచి వృత్తి నాటక సమాజాలకు స్టడీ ట్రావెల్ గ్రాంట్లు- అనే క్రొత్త పథకాన్ని ప్రవేశ పెట్టింది. దీనివల్ల కొన్ని నాటకసమాజాలు తమ సాంకేతికనిపుణతను పెంపొందించుకోవడానికి వీలు కలుగుతుంది.

సంఘాల రిజిస్ట్రేషను చట్టం క్రింద నమోదయిన నాటక సమాజాలు.

కొత్తనాటికల ప్రదర్శన పథకం క్రింద సహాయం లభింప జేయడానికి ఎన్నికచేసిన సమాజాలకు యీ పథకం వర్తిస్తుంది.

సహాయానికయి ఎన్నికయిన ప్రతి వృత్తి నాటకసమాజం ఆ సంవత్సరం కంటే ఎక్కువ గాకుండా ఒక బృందాన్ని యితర నాటక సమాజాలలోని సాంకేతిక అభివృద్ధి తెలుసుకొనేందుకయి పంపవచ్చును. వీటికి అయ్యేఖర్చులు ప్రతిసంవత్సరం ప్రతి బృందానికి రు. 25 వందలకు మించకుండా వుంటే యీ క్రింది విధంగా కేంద్రప్రభుత్వం భరిస్తుంది.

రోడ్డు ప్రయాణం:- ఇతరరాష్ట్రాలలో స్వరాష్ట్రంలో రైల్వే స్టేషన్‌కు రానుపోను అయ్యే బస్సు ఛార్జీలు మనిషికి రు. 10 లు మించకుండా వుండి, బృందనాయకునిచే ధృవపరచబడాలి.

రైలుప్రయాణం:- ప్రయాణము చేసిన మొదటితరగతి లేక అంతకు తక్కువ తరగతి రైలుఛార్జీలు తిరుగు ప్రయాణపు టిక్కెట్లు తీసుకొన్న ఛార్జీలు మాత్రమే ఇవ్వబడును.

రోజుబత్తా:- ప్రయాణం మొదలయిన రోజునుండి ప్రయాణం ఆపు చేసిన రోజువరకు రోజుకు రు, 10 ల చొప్పున యివ్వబడుతుంది. 15 రోజులకు మించినయెడల యీ బత్తాఇవ్వబడదు.

ఈపథకంలో చేరగోరే వృత్తి నాటక సమాజాలు ప్రయాణానికి నెలరోజుల ముందుగా శాస్త్రీయ పరిశోధన,సాంస్కృతిక వ్యవహారాలమంత్రిత్వశాఖకు నిర్ణీతఫారములో నివేదించుకోవలెను. ప్రయాణ కార్యక్రమాన్ని అంగీకరించిన తరువాత ప్రభుత్వం 50శాతం ఖర్చును దిగువ మరతులకు లోబడి అడ్వాన్సుగా యిస్తుంది. మరతు ఏమంటే ఒకవేళ ఈ కార్యక్రమం ఆపుజేసినా లేక అంచనా వేసినదానికంటె తక్కువ ఖర్చుజరిగినా డబ్బు ప్రభుత్వానికి వాపసుచేయాలి, పర్యటన పూర్తికాగానే ప్రతి గ్రూపు నివేదిక సమర్పించాలి. యీ క్రింది మరతులకు లోబడిన గ్రాంటు యివ్వబడుతుంది.

సాధ్యమయినంతవరకు దర్శించనున్న నాటక సమాజాన్ని సంప్రదించి ముందుగానే పర్యటన కార్యక్రమం నిర్ణయించుకోవాలి.

ఈ పథకం క్రింద సహాయం పొందే నాటక సమాజాలు. తమ ప్రదర్శనలు దర్శించవచ్చిన యితర బృందాలకు తగు సహకారం యివ్వాలి.

పర్యటన ముగింపు తర్వాత సమర్పించే నివేదికతో రైలుఛార్జీల రసీదులు జతపర్చి పంపాలి.

తూర్పు జర్మన్ పౌరులు శరణార్థులుగా పారిపోవటానికి అనేక కారణాలున్నవి. ఆహార కొరత, రాజకీయ నిర్బంధాలు, ఆర్థిక దోపిడీల వంటివి వీటిలోకొన్ని కారణాలు.

ఆకాశవాణిలో

హైదరాబాదు-ఎ

ఆదివారం ఆగస్టు 13

476.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని (విజయవాడ నుండి 6లే), 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా. 7-15"అమరవాణి"సంస్కృత కార్యక్రమము(విజయవాడనుండి6లే) 7-30 వి. వి. శ్రీఖండే: ఖయాల్ ఆహిర్ భైరవి, 7-45 సంగీత శకుణ, 8-00 అం-వా, 8-15 హిం-వా. 8-30 ఇండియన్ మార్చ్‌టూన్స్, 8-45 సుబద్ధ సంగీత్, 8-45 పిల్లలకు పాటలు 9-00 "ఎవ్వోంకెలియే" 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్, 1-00రంగవల్లి, 1-45 విరామ సంగీతం, 1-50 తె-వా, 2-00 ప్రాదేశిక్‌సుగమ్‌సంగీత్ 2-10 ఉ. వా, 2-20 బాల వినోదం, 3-00 తరుణభారతి యువజనులకార్యక్రమం(విజయవాడ నుండి6లె). 4-00 వాతావరణసూచన,ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక వర్తమానములు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 "నగరవాణి", 7-00 తె-వా, 7-15 కన్నడ శ్రోతలకు,7-30వాటిక(ఉర్దూ) 8-00 చిత్రసీమ, 8-30 వి.వి.శ్రీఖండే: ఖయాల్ కేదార్, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లినుండి 6లే, 9-45 తుమ్రీ, 10-00 ఎ. ఐ. ఆర్. వాద్య బృందము,10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 పర్వతనేని వీరయ్య చౌదరి ఎస్.ఎల్.ఎన్. శాస్త్రి: వయొలిన్, ఎ. వెంకటేశ్వరరావు: మృదంగం, 9-30 ప్రసార సమాప్తి.

42.02 మీ [7140 కిలోసై]

మ॥ 12-30 హైదరాబాదు ఎవలె, 2-10 శాస్త్రీయ సంగీతం, ముసిరి సుబ్రహ్మణ్య అయ్యర్, 2-30హైదరాబాద్ ఎ వలె, 4-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె' 6-15 గ్రామస్థుల కార్యక్రమము' 7-00 తె.వా 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 8-00హైదరాబాదు ఎవలె, 9-15 డా॥ అమీరూ చక్రవర్తి "టాగూర్ యాజ్ ఎ మాన్" అను ఆంగ్ల ప్రసంగమునకు తెనుగు అనువాదము, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 భక్తి రంజని: 6-55 ప్రసార విశేషాలు,7-00 తె-వా, 7-15 అమరవాణి, 7-30 త్యాగరాజ కృతి సమాన్నాయం: ఎమ్. బాలమురళి కృష్ణ, 7-45 సంగీత శకుణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 పాలవెల్లి, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కె.తిరుమలాచార్యులు: వీణ 1-00 తాళవాద్య కచేరీ, 1-30 లలిత సంగీతం: ఎం. దుర్గాప్రసాద్, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-00 తరుణ భారతి, 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 కల్పలత-శ్రోతలుకోరిన పాటలు, 8-00 టి.ఎల్. ప్రసూనాంబ 9-00 అం-వా, 9-15 లలిత సంగీతం: ఎమ్. దుర్గాప్రసాద్, 9-30 ఢిల్లినుండి 6లే, 9 45 గానసుధ, 10-00 కె. తిరుమలాచార్యులు: వీణ, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ఉస్మానియా వైస్‌ఛాన్సులర్ వద్దకు శ్రీ బి.ఎస్. మహదేవ్ సింగ్ రాయబారం

హైదరాబాదు, ఆగస్టు 11

ఉస్మానియా విశ్వవిద్యాలయము మజ్దూర్ సంఘ అధ్యక్షులు శ్రీ బి.ఎస్. మహదేవ్ సింగ్ ఉస్మానియా విశ్వవిద్యాలయఉపాధ్యక్షుని కలుసుకొని యూనివర్సిటీ అధికారులు సిబ్బందికి నిర్ణయించిన జీతాలస్కేళ్ళు బహుస్వల్పంగా వున్నకారణాన అవి ఆమోదయోగ్యముగా లేవనిచెప్పారు. ప్రభుత్వం నియమించిన వేతననిర్ణయ సంఘం చేసిన సిఫార్సుల ప్రకారం వీటిని సవరించాలని ఆయనకోరారు. వైస్ ఛాన్సులర్ శ్రీ మహదేవ్ సింగ్ చెప్పినవిషయాలను సావధానంగావిని సంస్థ ఆర్థిక పరిస్థితులు చక్కబడ్డ తర్వాత పరిశీలించగలమని చెప్పినట్లు తెలుస్తున్నది.

నగర వార్తలు

తోపులబట్టిలో శ్రీమహాంకాళీ మాతేశ్వరి వార్షికోత్సవము

ప్రతి సంవత్సరమువలె తోపులబట్టి బస్తీలో శ్రీమహాంకాళీ ఉత్సవము జరుగును.

శ్రావణ శు॥ విదియ ఆదివారము (ఆగస్టు 13 వ తేదీన) నాడు ఉదయము 7-00 గంటల నుండి సాయంత్రము 5-00 గంటలవరకు బోనాలు, హారతిపూజ, సప్తశతి పారాయణము, భజనలు ఉండగలవు. మధ్యాహ్నము ఘటముతో ఊరేగింపు జరుపబడును.

అంతర్ సాంకేతిక కళాశాలల ఆటలపోటీలు

వచ్చేనెలలో ప్రప్రథమంగా అంతర్ సాంకేతిక కళాశాలల క్రీడా పోటీలు నగరంలో నిర్వహించుటకు రాష్ట్ర సాంకేతికవిద్యాశాఖాధికారినిశ్చయించినట్లు తెలుస్తున్నది. ఇందులో గవర్నమెంటు కళాశాలలు, ప్రయివేటుకళాశాలలు పాల్గొన వీలుకలదు. మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌లోని అన్ని సాంకేతిక కళాశాలలూకూడా పాల్గొనవచ్చును.

ముందు అన్నిసాంకేతిక కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు,ఇన్‌స్ట్రక్టర్లు, సమావేశమై పోటీ నిబంధనలు,ఆటలపోటీల కార్యక్రమాలను రూపొందించిన తరువాత పోటీలు ప్రారంభమగును. హైదరాబాదుకు లైటి కళాశాలలకు వారు తమ పోటీలు ఎప్పుడు ఎక్కడ జరుగునో ముందుగానే తెలియజేయబడుతుందని క్రీడలలో పాల్గొన తలచువారు స్వంతంగానే తమ సదుపాయములు ఏర్పాటుచేసుకోవలసి వుంటుందట.

నగరంలో గుజరాత్ గవర్నర్ పర్యటన

నిన్న గుజరాత్ గవర్నర్ నవాబ్ మెహదీనవాజ్ జంగ్ నగరములోని రాధాకిషన్ హోం, వేజ్‌బాయ్‌బాల్ నివాస్, రాధాకిషన్ బాలికాభవన్‌లను సందర్శించారు.

శ్రీమతి తహ్మీనాబాయ్‌ధాగే, శ్రీమతి రాంచందర్, శ్రీవి.కె.ధాగే, శ్రీరాయ్ దిల్‌సుక్‌రాం, శ్రీప్రేంజీలాల్ జీ ప్రభృతులు గుజరాతుగవర్నర్ ఈ సంస్థలను చూడటానికి రాగానే అక్కడ ఆయనకు స్వాగతంచెప్పి వాటికి చెందిన వివిధ భాగాలను చూపారు ఈమూడు సంస్థలద్వారా జరుగుతున్న కృషికి గవర్నరుమెహదీనవాజ్‌జంగ్ సంతృప్తినిప్రకటించారు.

హైవేస్ శాఖ సిబ్బందిచే నిరసన సమ్మె

ఆంధ్రప్రదేశ్ హైవేస్‌శాఖ సిబ్బంది సంఘం యీనెల 22 న నిరసన సూచకంగా హైవేస్ పనివారు ఒకరోజు సమ్మె చేస్తారని హైవేస్ శాఖ చీఫ్ ఇంజనీర్‌కు పబ్లిక్ వర్క్స్, ప్రణాళిక, శాఖలకు చెందిన కార్యదర్శులకు నోటీసు అందచేసింది. హైవేస్ శాఖ సిబ్బంది సంఘ కార్యవర్గము గతనెల 10 న జరిగిన సమావేశంలో యీనిర్ణయము చేసింది. సిబ్బంది కోర్కెలను పేర్కొంటూ ప్రభుత్వానికి యూనియన్ ఒక మెమొరాండము కూడా అందచేసింది.

అయిలాబాదు బాలానందకేంద్ర సంస్థల ప్రారంభోత్సవం

అయిలాబాదు, ఆగస్టు 10

అయిలాబాదులో కొత్తగా నెలకొల్పబడ్డ బాలానంద కేంద్రములు చెందిన నర్సరీ, కిండరుగార్టెన్, ప్రైమరిస్కూలును యీ నెల 9వ శ్రీమతి ధనలక్ష్మి బి. ఏ; డి. ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి శ్రీమతి భాగ్యలక్ష్మి బి. ఏ; బియిడి అధ్యక్షత వహించారు. అయిలాబాదుకి లోని ప్రముఖులు ప్రారంభోత్సవానికి హాజరైనారు.

17 వ వారము!

ప్రసాద్ ప్రొడక్షన్స్:

ససురాల్

రాయల్ - హైదరాబాద్

ఆటలు: 3-00, 6-15, 9-30

15 వ వారం

రీగల్ - లాతూర్.

12 వ వారం!

చంద్రకాంత్ రాయ్‌చూర్. లక్ష్మి నాందేడ్.

9 వ వారం:

సైదియా -బొరంగాబాదు.

8 వ వారం:

న్యూ మదన్ - గుల్బర్గా

—ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

వీరబాలిక సంపన్నబాలికలు, ఉనికి మార్చుకొంటే!

శంకర్ మూవీస్: **డార్క్‌స్ట్రీట్**

తా: అశోక్‌కుమార్, నిమి, అనూప్‌కుమార్, కె. ఎన్. సింగ్, మీర్జాముస్రిఫ్.

దర్శకత్వం:- నరేష్‌సైగల్. సంగీతం:- దత్తారాం.

దిల్‌షాద్ - హైదరాబాద్

నేడు, రేపు 4 ఆటలు: 12-00, 3-15, 6-15, 9-30.

విజయ టాకీస్- లాతూర్.

—దిల్‌షాద్ లిమిటెడ్ విడుదల.

4 వ సంయుక్త వారము

ఆదర్శ లోక్ సమర్పించు:

రాముదాద (వయోజనులకు మాత్రమే)

తా॥ షేక్‌ముక్తార్, జైమాల, ప్రిన్స్ సలీం, హనీఇరాని, చాంద్‌పుస్మాని,

అశోక్ హైదరాబాద్ మనోహర్ సికిందరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

—ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

10 వ సంయుక్త వారం

శాంతికళా వారి **"శాంత"**

సెలెక్టు బొల్లారం. రాహత్ మహల్ ముషీరాబాద్.

ఆటలు:- 2-00, 6-00, 9-30.

రాజరాజేశ్వరి- వరంగల్. సిటీ టాకీస్ - రాయ్‌చూర్

—ఈస్టిండియా విడుదల.

12 వ సంయుక్త వారం!

భరణి వారి: **బాటసారి**

నిర్మాత, దర్శకుడు: పి. రామకృష్ణ

తా: భానుమతి, నాగే

12 వ సంయుక్త వారం!

బి. ఆర్. ఫిలిమ్స్:

కానూన్

అశోక్‌కుమార్, నందా మరియు రాజేంద్రకుమార్.

జమ్‌ఖుద్

(ఎయిర్‌కండిషన్డు) హైద్రాబాద్.

అజంతా

సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు:

3-30, 6-30 మరియు 9-30.

మూవీస్ (ప్ర.)లిమిటెడ్ విడుదల.

లేఖిని

గ్రాంతూకాలతో వ్యాపారుల మోసం

ఆర్యా!

కిలోగ్రాం, గ్రాంలపద్ధతిని ప్రవేశపెట్టుట ప్రభుత్వం తీసుకొన్న మంచి చర్యే అనవచ్చును. 1000, 500,200, 100 గ్రాంల తూకాలను ప్రభుత్వం జారీచేసింది. అలవాటు చొప్పున ప్రజ సేరు పదార్థాలు కావాలని అడిగితే 1000 గ్రాంలు లేక ఒక కిలోగ్రాం యిస్తారు. అర్ధసేరు అడిగిన 5 వందల గ్రాంలుయిస్తారు కాని పావుసేరు యివ్వుమంటే 2వందలగ్రాంలే యిస్తున్నారు. నిజానికి 250 గ్రాంలు యివ్వాలి. 250 తూకాలు లేవని వ్యాపారులు అభ్యంతరంచెప్పుట పరిపాటయింది. 250గ్రాంలు యిచ్చుటకు 2 వందలు మరియు 50 తూకాలను వాడవచ్చు కాని అలాచేయుట లేదు ప్రభుత్వం 250 గ్రాంల తూకాలనయినా జారీచేయాలి. లేదా వ్యాపారులపై యీవిషయంలో గట్టి చర్య నయినా తీసికొనాలని కోరుచున్నాను

సికింద్రాబాద్ | 10-8-61 | ఇట్లు జె. ఆర్. గుప్త

న్యూయార్కు పత్తి

న్యూయార్కు, ఆగస్టు11	
ప్రారంభం	34-59
ముగింపు	34-59

నేటిరాత్రి — నేటిరాత్రి

రజనీచిత్రా సమర్పించు:

ఎలిఫెంట్ క్వీన్

తా: హెలెన్, అజాద్, సుందర్, షకీల.

స్టేట్ టాకీస్-హైద్రాబాద్.

నేడు, రేపు4ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

తాజ్‌మహల్-మల్లేపల్లి. **చిత్రా**-సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

—సుధాపిక్చర్స్ విడుదల.

నేటిరాత్రి — నేటిరాత్రి

పద్మినియొక్క అమోఘ నృత్యములకు వేలాది ప్రజలు పరవశులగుచున్నారు. మీరును త్వరపడండి.

నవ్యకళామందిర్ వారి.

శ్రీ హృదయం (తెలుగు)

తా: పద్మిని, జెమినిగణేశన్, తంగవేలు, కె. నటరాజన్, టి. ఆర్. రామచంద్రరావు.

కమల్-హైద్రాబాద్. **రాజేశ్వర్**-సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 2-30, 6-00 మరియు 9-30 గం॥

త్వరలో: శ్రీనివాస్-వరంగల్.

—శ్రీ ఫిలిమ్స్ విడుదల.

18-8-61 సా॥ 3-30 నుండి విడుదల

అద్భుత రసవత్తర ఘట్టములు ఇంపైన సంగీతముగల చిత్రం.

ఒ. పి. నయ్యర్ చే కూర్చబడిన 12 ఇంపైన పాటలు:

మిత్రా ప్రొడక్షన్సు: బసంత్

తా: నూతన్, షమ్మికపూర్, మినోముంతాజ్, ప్రాణ్, కామెు, మురాద్, కక్కు, జానీవాకర్.

నిర్మాత, దర్శకుడు: బి. మిత్ర. సంగీతం: ఒ. పి. నయ్యర్.

అశోక్ హైద్రాబాద్ **మనోహర్** సికింద్రాబాద్

—మహేశ్వరీ పిక్చర్స్ విడుదల.

నేటిరాత్రి — నేటిరాత్రి

దేవలోకములోని దివ్య సన్నివేశములు, శ్రావ్యమైన సంగీతము అద్భుత ఘట్టములుగల చిత్రము.

విజయా వారి:

జగదేకవీరుని కథ

తా: ఎన్. టి. రామారావు, బి. సరోజాదేవి, రేలంగి, గిరిజ, ఋష్యేంద్రమణి, కన్నాంబ, ముక్కామల, సి. ఎస్. ఆర్, రాజనాల, ఎల్. విజయలక్ష్మి, కమలాకుమారి, బాల.

సాగర్ హైద్రాబాద్ ఆటలు: 2-00, 6-00, 9-30. మరియు రామా-వరంగల్.

అలంకార్ సికింద్రాబాద్ 2-30, 6-15, 9-45 గం॥ మోహన్-నిజామాబాద్

—విజయ విడుదల.

Edited Printed and Published by N. NarothamReddy
M. A at the for the Golkonda Publication Ltd
Golkonda Printing Press, Hyderabad A. P.

స్వాతంత్ర్య దినోత్సవానికి ఎర్రకోటలో ఏర్పాట్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 11

ఆగస్టు 15వ ఎర్రకోటలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంలో జరుగవలసిన ఏర్పాట్లు అతివేగముగా జరుగుతున్నాయి. ఈనెల మొదటినుంచీ రోజు విడిచి రోజు రిహార్సళ్ళు జరుగుతున్నాయి.

ఈ ఏడు ఉత్సవ కార్యక్రమాలు దాదాపు క్రిందటి ఏడు మాదిరిగానే వుంటాయి. ప్రధానమంత్రిచే సాయుధ దళాల సమష్టి సైనిక వందనం స్వీకరణ, జాతీయపతాకావిష్కరణ, ఆయన ప్రసంగం, జాతీయ గీతాలాపనవుంటాయి.

ఆగస్టు 15 ఉదయం 7-10 గంటలకు సాయుధదళాలు సిద్ధమవుతాయి. తర్వాత అయిదునిముషాలకు ప్రధానమంత్రి వస్తారు. సైనిక వందనాన్ని స్వీకరించి ఎర్రకోట మీదకు వెళ్ళి 7-30 గంటలకు జాతీయ పతాకాన్ని ప్రధానమంత్రిఆవిష్కరిస్తారు శతఘ్ని దళంవారు 31తుపాకులను పేలుస్తారు బ్యాండు దళం జాతీయ గీతాన్ని ఆలాపిస్తుంది.

ప్రధానమంత్రి ప్రసంగం తర్వాత ఆకాశవాణికి చెందిన కళాకారుల జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగుస్తుంది.

——

విశ్వశాంతికొరకు గాయత్రీ యజ్ఞము బ్రహ్మవిద్యా ప్రబోధము

ప్లవనామ సంవత్సర శ్రావణ శు॥ 2 ఆదివారము ఆగస్టు 13 మొదలుకొని శ్రావణమాసాంతము వరకు వివిధ స్థలములలో మ॥ రా॥ శ్రీ బెల్లె జగదీశ్వరయ్య శ్రేష్ఠిగారి ప్రోత్సాహమున శ్రీ పండిత గోపదేవ్ శాస్త్రి దర్శనాచార్యులు జరుపుతారు. కార్యక్రమములు జరిగే స్థలము వెంట వెంటనే కరపత్రములద్వారా తెలియపరచబడును.

వెండి బంగారు ధరలు

సముద్రాల రామవులుగారి చంద్రయ్య సిద్ధంబర్ బజారు ఫోన్ నెం. 4890.

హైదరాబాదు, ఆగస్టు11

బంగారము	142-00
అశోక్ చీపులు	142-25
సవరన్	94-50
వెండి 100 తు.	234-00
చిల్లర	2-37

కార్మిక వార్తలు

హైద్రాబాద్, ఆగస్టు 11

గత మే నెలలో రాష్ట్రంలో కొత్తగా 21 ఫ్యాక్టరీలు తెరిచారు. 875 మంది పనివారలకు వాటిలో ఉద్యోగం లభించింది. ఈ నెలలో 10 సమ్మెలు జరిగాయి. 6,871 మంది కార్మికులు వాటిలో పాల్గొన్నారు. ఫలితంగా 31,286 పనిరోజుల నష్టం సంభవించింది. ఈ మాసంలో వస్త్ర పరిశ్రమలో నూటికి 9 వంతుల మంది కార్మికులు పనిలోకి వెళ్ళలేదు. సిగరెట్టు పరిశ్రమలో 19 వంతుల మంది. ఇంజనీరింగ్ పరిశ్రమలో 15 వంతుల మంది, సిమెంటు పరిశ్రమలో 17 వంతులమంది, కాగితంపరిశ్రమలో 15 వంతులమంది పనివారలు కూడా యీ కాలంలో పనిలోకి వెళ్ళలేదు. 79 ప్రమాదాలు యీ నెలలో సంభవించాయి. వాటిలో 67 స్వల్పమైనవి. పనివారల నష్టపరిహార చట్టం క్రింద రు. 1,450 ల మొత్తాన్ని యీనెలలో చెల్లించారు.

హైద్రాబాద్, సికింద్రాబాదు నగరాలలోను, ఆజమాబాదు, కాగజ్ నగర్‌లలోను నెలకొల్పబడిన కార్మికుల విద్యా తరగతులు కొనసాగుతున్నాయి. వాటిలో తెలుగు, ఇంగ్లీషు, హిందీ, ఉర్దూ భాషలు బోధిస్తున్నారు. ఆజమాబాదు, హైద్రాబాదు, సికింద్రాబాదులలో తెరిచిన గ్రంథాలయాలకు యీ నెలలో మొత్తం 144 మంది కార్మికులు వెళ్ళి అక్కడ కల్పించిన సౌకర్యాలు పొందారు. కార్మిక సంక్షేమ కేంద్రాలలో వివిధ రకాల ఆటలు జరిగాయి. వీటిలో మొత్తం 47541 మంది పాల్గొన్నారు. వీటిలో 47 చలనచిత్ర ప్రదర్శనాలు కూడా యీ మాసంలో జరిగాయి, 31801 మంది ప్రదర్శనలను తిలకించారు, యీ కేంద్రాలలో ప్రారంభించిన ఉద్యోజన విద్యా తరగతులు యీ మాసంలో కూడా కొనసాగాయి. తరగతులకు 11,574 మంది హాజరయ్యారు.

సంక్షేమ కేంద్రాలలో నియమించబడిన హెల్త్ విజిటర్లు యీ నెలలో మొత్తం 911 కేసులు చూశారు, వీటిలో పాలపరఫరా పథకాన్ని కూడా ప్రవేశపెట్టారు. కార్మికులపిల్లలకు 6,701 మందికి పాలుపంపిణీ చేశారు.

కార్మికులు, వారి కుటుంబాల వారి సహకారంతో ముషీరాబాదులోని కార్మికసంక్షేమ కేంద్రంలో టాగూరు శతవార్షిక జయంత్యుత్సవం పండుగపబడినది. ఆజామాబాదు సంక్షేమ కేంద్రంనుంచి హిందీప్రచార పథ పరీక్షలకు హాజరైన కార్మికులలో ఇద్దరు మొదటి తరగతిలో, ఆరుగురు రెండవ తరగతిలో, మిగిలిన వారు మూడవ తరగతిలో ఉత్తీర్ణులయ్యారు. సనత్‌నగర్ ప్రాంతంలోని కార్మికులకు ప్రథమచికిత్సలో శిక్షణ ఇవ్వడం ముగిసింది.

.....

వినుకొండ తాలూకాలో శిస్తు రెమిషను

హైద్రాబాద్, ఆగస్టు 11

గుంటూరుజిల్లా వినుకొండతాలూకాలోని దిగువ గ్రామాలలో మెట్ట భూమిలో మిడతలదండు ఫలితంగా పంట నష్టపోయిన కారణంగా ప్రభుత్వం 1370 ఫసలీ కిస్తుపూర్తి రెమిషన్ యిచ్చింది.

భూమిలో నాల్గు అణాలు అంతకన్నతక్కువపంటతేలిన వాటికే యీ రెమిషన్ వర్తిస్తుంది

1. ఇనపోలే, 2 సూరేపల్లి, 3 తిమ్మాయపల్లి, 4. వినుకొండ గ్రా. పెద్దవరం.

సహకారోద్యమంలో అనధికార్లకు శిక్షణ ఇవ్వడానికై హయాత్‌నగర్ బ్లాకును ఎన్నిక చెయ్యడానికి, ప్రపంచ విత్తనాల ఉద్యమ కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ బ్లాకులో అమలు పరచడానికి రెండవ స్థాయీ సంఘం తీర్మానించింది.

ప్రజాళిక సంఘం సభ్యుడు శ్రీ, సి. ఎం. త్రివేది గత నెల 16 వ తేదీన ఇబ్రహింపట్నం బ్లాకును సందర్శించి గ్రామాలలో మానవశక్తి వినియోగానికై అక్కడ అమలు పరచబడుతున్న పైలెట్ ప్రాజెక్టును పరిశీలించారు.

——

లావోస్ తాటస్థ్యనిబంధనావళిపై సుదీర్ఘ చర్చ

జెనీవా, ఆగస్టు 11

లావోస్‌పై జెనీవా సమావేశం నిన్న సుదీర్ఘంగా జరిగింది. లావోస్ తాటస్థ్యమును పరిరక్షించుటకు తయారుచేయబడిన నిబంధనావళి పీఠిక పరిశీలన నిన్న పూర్తి అయింది. 84 నిబంధనలలో కూడిన ఈ నిబంధనావళిలోని మొట్టమొదటి నిబంధన ఈపీఠిక. నిన్నటి సమావేశానికి మాక్‌డోనాల్డు (బ్రిటన్) అధ్యక్షత వహించాడు.

——

సికింద్రాబాదు మడ్ ఫోర్టు సమీపంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో9వతరగతికి హైద్రాబాదు జిల్లా పరిషత్తు అధ్యక్షులు డా. ఎం ఎస్. లక్ష్మీనర్సయ్య ఎం, ఎల్. ఏ. యీనెల 14వ తేదీ సాయంత్రము ప్రారంభిస్తారు కార్యక్రమానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖాధికారి శ్రీ యం. బి. రాజారావు అధ్యక్షతవహిస్తారు.

భారతీయ ఆర్థిక గణాంక ఉద్యోగుల శాఖలు

న్యూఢిల్లీ, ఆగస్టు 11

భారతీయ ఆర్థిక, గణాంక ఉద్యోగుల శాఖలకు సాయిదా నిబంధనావళికి, దాదాపు తుదిరూపం ఇవ్వడం జరిగింది. కాగా ఈ నిబంధనలకు ఇటీవల ప్రతిపాదించిన ఒక సవరణను కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషనుకు వారి ఆమోదం లేదా అభిప్రాయాల నిమిత్తం పంపడం జరిగిందని మరోప్రశ్నకు దేశీయ వ్యవహారాల మంత్రిత్వశాఖలో మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ తెలియజేశారు. కమిషను నుండిసమాధానం రాగానే ఆ నిబంధనావళి ప్రకటనకు ప్రభుత్వ ఆమోదం అందజేయబడగలదని కూడా ఆయన అన్నారు.

.....

కుష్ఠురోగ నివారణకు ఉచిత వైద్య చికిత్స

మెదక్, ఆగస్టు 11

హకీం మహ్మద్ షర్ఫుద్దీన్ సగరు యాత్ర గడి పెద్దాపురంనుంచి యిలా ప్రకటిస్తున్నారు:

కుష్ఠురోగులకు ఉచితంగా వైద్య చికిత్సచేసి వారిని రుగ్మత్త నుంచి విముక్తులను చేయుటద్వారా కుష్ఠువ్యాధి సమూలముగా నిర్మూలించ ముయించుకొన్నాను. అనిఇదితమధ్యేదిని కముగా పెట్టుకొని కృషిచేయనిశ్చయించినట్లు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

——

రఘునాథపురం చేనేత పారిశ్రామికుల సంఘ నూతన కార్యవర్గం

రఘునాథపురము, ఆగస్టు 11

భువనగిరి తాలూకా రఘునాథపురం చేనేత పారిశ్రామిక సహకార సంఘం సప్తమ మహాసభ శ్రీ భోగరాములుగారి అధ్యక్షతన జరుపబడినది. కార్యదర్శి గత సంవత్సరం నివేదికను సమర్పించారు. వచ్చే సంవత్సరానికై నూతన కార్యవర్గం కూడా ఎన్నుకోబడింది. శ్రీయుతులు బింగి నిద్దప్ప అధ్యక్షులుగాను, బింగి రామస్వామి ఉపాధ్యక్షులుగాను, భోగ నరసయ్య కార్యదర్శిగాను, కట్కుము గురుస్వామి కోశాధిపతిగాను, తోక వెంకటయ్య కొంగరి లక్ష్మీనర్సయ్య, భోగనారాయణ, పెంట పెద రామయ్య, సాయిని ముత్తయ్య, మంగలి పెల్లి బక్కయ్య, గుజ్జరాజయ్య సభ్యులుగాను ఎన్నుకోబడిరి.

——

సర్దార్‌నగర్ మాధ్యమిక పాఠశాల విద్యార్థి సంఘం

సర్దార్‌నగర్, ఆగస్టు 11

జిల్లా పరిషత్తు మాధ్యమిక పాఠశాల సర్దార్‌నగర్ చేవెళ్ల తాలూకా హైద్రాబాదు జిల్లా, విద్యార్థి సంఘపు ఎన్నికలు శ్రీ కె.వర్మవేది ప్రధానోపాధ్యాయులుగారి అధ్యక్షతన యీ నెల 10 వ తేదీన జరుపబడినవి. ఎన్నికల అనంతరం విద్యార్థి సంఘముయొక్క ఆశయములు మరియు ఉద్దేశ్యములను గురించి ప్రధానోపాధ్యాయులు ఉపన్యసించిరి. ఈ దిగువ సభ్యులతో కార్యనిర్వాహక వర్గము యేర్పాటైనది.

అధ్యక్షుడు టి.కిష్టయ్య 8వ తరగతి కార్యదర్శి కె. యాదయ్య 7 వ తరగతి, సహాయకార్యదర్శి ఆర్. సర్దార్ సింగ్ 6 వ తరగతి;

తరగతుల ప్రతినిధులు: శ్రీ బి రాంరెడ్డి కె. కిష్టయ్య, కె. ఎల్లయ్య,మాణయ్య రామకృష్ణ, చంద్రయ్య, అబ్దుల్ సత్తారు, బి. సుదర్శన్.

——

పోస్టల్ జీవితభీమా:ఒక ప్రకటన

హైద్రాబాదు, ఆగస్టు 11

పోస్టల్ జీవితభీమా పాలసీదార్లందరూ తమ భీమా మొత్తాలు ఎవరికి చెందాలో వారిపేర్లను తెలియజేసి, క్లెయిములను తపాలా అధికారులు త్వరితంగా పరిష్కరించేందుకు తోడ్పడాలని ఆంధ్ర మండల పోస్టుమాస్టర్ జనరల్ ఒక ప్రకటనలో కోరారు. "జీవిత భీమాశాఖ, పోస్టుమాస్టర్ జనరల్ కార్యాలయం, హైద్రాబాదు" అనే చిరునామాకు వ్రాసి పాలసీదార్లు నామినేషను ఫారాలను తెప్పించుకోవచ్చును. ఆ ఫారాలను పూర్తిచేసి, తిరిగి ఆ చిరునామాకే పంపాలని కూడా ప్రకటనలో వుంది.

——

జిల్లా వెనుకబడిన జాతుల మహాసభ

రామన్నపేట, ఆగస్టు 11

రామన్నపేటలోని స్థానిక కార్యాలయములో తాలూకాప్రముఖ కార్యకర్తలు యీనెల 8న సమావేశమై జిల్లా వెనుకబడినజాతుల మహాసభను జరుపుటకు నిశ్చయించి ఈ క్రింది విధముగా తాత్కాలిక కార్యవర్గమును ఏర్పాటుజేసిరి.

అధ్యక్షులు: శ్రీ జి. పుల్లయ్య.

ఉపాధ్యక్షులు: శ్రీ ఎల్. సత్యనారాయణ.

కన్వీనర్: పి. రాజారావు.

కార్యదర్శి: శ్రీ వి. మనోహర్.

సభ్యులు: శ్రీయుతులు పోతరాజు నర్సయ్య, జి. భుజంగరావు, జె.రామలింగం, పి. పుల్లయ్య. యం. నరసయ్య.

పొగాకు సేద్యం

ఆధునిక పద్ధతులలో శిక్షణ

హైద్రాబాదు, ఆగస్టు 11

మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో వర్జినియా పొగాకు సేద్యములో అభివృద్ధికర విధానాలను ప్రవేశపెట్టటానికై రాజమండ్రిలోని భారత కేంద్ర పొగాకు పరిశోధన సంస్థలో శిక్షణ యివ్వబడుతుంది. వర్జినియా పొగాకు పండించదలచి, అధికతర పంట తీయుటకై అభివృద్ధికరమయిన నూతన విధానాలను ప్రవేశపెట్టగోరే వారికి యీ శిక్షణ యివ్వబడుతుంది. ముఖ్యంగా గ్రేడింగు, మొక్కల సంరక్షణలో, అభివృద్ధికర విధానాలు ప్రవేశపెట్టుటలో, క్యూరింగులో, సేద్యంలో శిక్షణ యివ్వబడుతుంది. పొగాకు ఉత్పత్తికి సంబంధించిన యీ క్రింది విషయాలపై బోధనతో పాటు ప్రత్యక్ష శిక్షణ కూడా యివ్వబడుతుంది.

1. తగిన సేద్య భూమిని ఎన్నుకొనుట. భూమిని సేద్యయోగ్యము చేయుట. ఎరువులవాడకం వగైరా.

2 విత్తనాలు వేయుట, నీరు పెట్టుట, కలుపుతీయుట,

3. క్రిమి కీటకాలు యితర రోగాల నివారణకై మందు జల్లుట, పంట కోయుట, క్యూరింగ్ వగైరా.

రెండు కోర్సులు:- బోధన తెలుగు, ఇంగ్లీషులలో జరుగుతుంది. దిగువ పేర్కొన్న రెండు కోర్సుల రూపంలో శిక్షణ ఇవ్వబడుతుంది.

1. సేద్యానికి సంబంధించిన అన్ని దశలలో పూర్తికోర్సు. ఇది 1961 సెప్టెంబరు లగాయతు 1962 మార్చి 15 వ తేదీ వరకు జరుగుతుంది.

2. క్యూరింగులోశిక్షణ. ఇది 1962 జనవరి 15 నుంచి మార్చి 15 వరకు జరుగుతుంది.

రాజమండ్రిలో కేంద్ర పొగాకు పరిశోధనా సంస్థలలో పై విషయాలలో శిక్షణ యిచ్చుటయేగాక గుంటూరు ఉపకేంద్రంలోగూడా స్వల్పకాలిక శిక్షణ యివ్వబడుతుంది. యీ శిక్షణతోపాటు పొగాకు ఉత్పత్తిదారులకు ఉత్పత్తికి సంబంధించిన మూడవ దశలలోని ప్రతి అంశంపై వారము రోజులపాటు ప్రత్యక్ష శిక్షణగూడా యివ్వబడుతుంది. శిక్షణ ఉచితంగానే యివ్వబడుతుందిగాని భోజనవసతి సౌకర్యాలు ఇతర ఖర్చులు అభ్యర్థులు స్వయముగానే భరించుకోవాలి. అవసరమైతే పర్యటన ఖర్చులు కూడా తామే భరించాలి. రాజమండ్రి కేంద్రంలో అభ్యర్థులకు శిక్షణాకాలంలో ప్రతిఒక్కరికి నెలకు రు. 40 చొప్పున యివ్వాలనే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వుంది. యీ ప్రతిపాదన అంగీకరించబడిన యెడల శిక్షణకుఎన్నుకోబడినఅభ్యర్థులందరికి స్టయిఫెండు ఇవ్వబడుతుంది శిక్షణపొందిన అభ్యర్థులకు ఉద్యోగం లభించ జేస్తారనే హామీ వుండదు. శిక్షణ పొందదలచినవారు క్రింది వివరాలు తెలియబరుస్తూ దరఖాస్తులు పంపుకోవచ్చును.

చదవటం వ్రాయడం యెంత వరకు వచ్చును. తమకుగాని తమ తల్లిదండ్రులకుగాని పొగాకు సేద్యంచేసే స్వంతభూమి యెంతవున్నది. వ్యవసాయములో ముఖ్యంగా పొగాకు సేద్యంలో అనుభవం యెంతవున్నది. రాజమండ్రిలోని కేంద్ర పొగాకు పరిశోధన కేంద్రం డైరెక్టరుకు మొదట పేర్కొన్న కోర్సు కొరకయితే 1961 ఆగస్టు 15వతేదీ వరకూ రెండవ కోర్సుకయితే 1961 డిసెంబర్ 16వ తేదీవరకు దరఖాస్తులు పంపవలెను.

——

న్యూస్ ప్రింటు సరఫరా

న్యూఢిల్లీ, ఆగస్టు 11

న్యూస్ ప్రింటు దిగుమతి కొరకు - ముఖ్యముగా చెల్లింపులు రూపాయలలో జరిగేదేశాలనుండి దిగుమతిచేసుకోవడానికిపర్మాట్లుఇప్పుడు సంతృప్తికరముగా పూర్తి అయినాయనీ, అప్పుడే కొంత న్యూస్ ప్రింటు వచ్చిందనీ, ఈ ఏర్పాట్లలో అనుకోని ఆలస్యంజరగడంకారణంగాకొన్నివారాలక్రిందట న్యూస్ ప్రింటుకొరత ఏర్పడుతుందేమో అని భయపడడంజరిగిందనీ కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ నిత్యానంద కానుంగో లోక్‌సభలో ఈవేళ శ్రీ జినచంద్రన్, 15 మంది ఇతర సభ్యులు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ తెలియచేశారు. కెనడా అమెరికాల నుండి సకాలంలో మరికొంత న్యూస్‌ప్రింటు సప్లయిలు అందగలవని ఆశిస్తున్నారనీ, అందువల్ల న్యూస్‌ప్రింటు సంఘటనావిషయములో ఎట్టి అపోహలు పడవలసిన అవసరము లేదని కూడా కేంద్ర మంత్రి తెలియచేశారు.

——

మార్కెట్ల బిల్లు సెలక్టుకమిటీ

హైద్రాబాదు, ఆగస్టు 11

1961 వ సం॥పు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయోత్పత్తులు, పశువుల మార్కెట్ల బిల్లుకు సంబంధించిన సంయుక్త సెలక్టు కమిటీవారు యీక్రింద పేర్కొన్న పరిదేశాలలో వాటికి ఎదురుగా తెలిపిన తేదీలలో సమావేశమై యీ బిల్లు పట్ల ఆసక్తిగల వ్యక్తుల నుంచీ, సంస్థల నుంచి వినతిపత్రాలు స్వీకరిస్తారు: 1. అదోని మార్కెటు కమిటీ కార్యాలయంలో 1961 సెప్టెంబరు 4 వ తేదీ ఉదయం 11 గం॥ లకు. 2 వరంగల్ మార్కెటు కమిటీ కార్యాలయంలో సెప్టెంబరు 6 వ తేదీన ఉదయము 11 గంటలకు.

కాశ్మీరు భారతదేశ సంలీనానికి పూర్తి మద్దతు

ఇంతవరకు రష్యావైఖరిలో మార్పు రాలేదని క్రుశ్చేవ్ ప్రకటన

మాస్కో, ఆగస్టు 11

కాశ్మీర్‌ను భారత దేశంలో విలీనంచేయాలని రష్యా పూర్తి మద్దతునిచ్చిందని నిన్న రష్యా ప్రధాని నికితా క్రుశ్చేవ్ ప్రకటించాడు.

ఇచటి రుమేనియా దౌత్యాలయములో యేర్పాటు చేయబడిన ఒక విందులో ఒక భారతీయ విలేఖరి కాశ్మీర్ సమస్యపై ప్రశ్న వేయగా తాను ఈమధ్యభారత దేశాన్నిదర్శించి వచ్చినప్పటినుండి భారత - కాశ్మీర్ సంబంధ విషయంలో అభిప్రాయాన్ని ఇంతవరకు మార్చుకోలేదని క్రుశ్చేవ్ తెలిపాడు.

——

పుస్తకాల ప్రచురణసంస్థ

ప్రభుత్వం ప్రారంభిస్తుందని శాసనమండలిలో విద్యామంత్రి ప్రకటన

హైద్రాబాద్, ఆగస్టు 11

రాష్ట్రప్రభుత్వం, పుస్తక ప్రచురణ సంస్థను ప్రారంభించుటకు నిశ్చయించిందని యీ పథకానికి సంబంధించిన వివరాలు ప్రభుత్వ పరిశీలనలో వున్నాయని రాష్ట్రవిద్యామంత్రి శ్రీ ఎస్.బి.పి. పట్టాభిరామారావు నిన్నటి శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయములో శ్రీ పి. శ్రీరామమూర్తి అడిగిన ప్రశ్నకు చెప్పిన జవాబులో వెల్లడించారు.

విద్యామంత్రి మరో ప్రశ్నకు యిచ్చిన సమాధానంలో ఎయిడెడ్ స్కూళ్ళకు గ్రాంట్లు యివ్వడానికై అనుసరచబడుతున్న కోడ్‌ను సవరించుటకై నియమించబడ్డ ఉపసంఘం ప్రభుత్వానికి తన నివేదికను అందచేసిందని తెలియచేశారు. శ్రీ పి. శ్రీరామమూర్తి అడిగిన మరో ప్రశ్నకు ఆంధ్ర ప్రాంతానికి చెందిన క్రీడాసక్తిపరులైన విద్యార్థులకు వైద్య, సాంకేతిక వృత్తి కళాశాలలో సీట్ల కేటాయింపు విషయంలో ప్రభుత్వం యెలాంటి ఉత్తర్వు యిచ్చివుండలేదని అయితే తెలంగాణా ప్రాంతంలో యీ తరగతికి చెందిన విద్యార్థులకు వృత్తి విద్యాసంస్థలలో సీట్లు ప్రత్యేకింపు సౌకర్యం కల్పించబడిందన్నారు.

రసాయనిక ఎరువులు సక్రమంగా పంపిణీ చేయుటకై ప్రభుత్వం తాజా ఉత్తర్వులు జారీచేసిందని కొల్లా వెంకయ్య అడిగిన ప్రశ్నకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి జవాబు చెప్పారు. ఈ సంవత్సరం జనవరి 1 వ తేదీనుంచి జూన్ 15 వ తేదీవరకు 68,956 మెట్రిక్ టన్నుల యెరువులు (ఫెర్టిలైజర్లు) యీ రాష్ట్రానికి అందాయని ఆయన వివరించారు.

——

నిజామాబాదు జిల్లా 8 అసెంబ్లీ స్థానాలకు 52 మంది కాంగ్రెసు దరఖాస్తులు

కామారెడ్డి స్థానానికై డజన్ మంది

(మా.వి)

నిజామాబాద్, ఆగస్టు 11

నిజామాబాద్ జిల్లాలో నున్న 8 అసెంబ్లీస్థానాలకు 52మంది కాంగ్రెస్ కార్యకర్తలు దరఖాస్తులు పెట్టుకొన్నారు. కామారెడ్డి స్థానానికే డజన్ మంది అభ్యర్థులు కాంగ్రెసు టికెట్టు ఇవ్వమని దరఖాస్తు పెట్టుకున్నారు. ఈజిల్లాకు చెందిన ముగ్గురు మహిళలు గూడ దరఖాస్తుదారులలో ఉన్నారు. గత రెండు జనరల్ ఎన్నికలలో నిజామాబాదుజిల్లాకు సంబంధించిన కార్యకర్తలకు స్థానాలివ్వలేదని జిల్లాముఖ్యనాయకులు పి.సి.సి. అధ్యక్షులకు, ఎలక్షన్ సభ్యులకు మెమోరాండాలు ఇచ్చారు. ఈ జిల్లాకు చెందిన కాంగ్రెసు కార్యకర్తలకే టికెట్లు ఇవ్వవలయునని గట్టిగాకోరుచున్నట్లు తెలుస్తున్నది.

ఆర్మూర్‌లో ఉర్దూ 9వ తరగతి

ఆర్మూర్ ఉన్నత పాఠశాలలో ఆగస్టు 7వ తేదీ సాయంత్రం జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ చౌటుపల్లిహనుమంతరెడ్డి ఉర్దూ 9 వ తరగతికి ప్రారంభోత్సవము చేశారు. ఆర్మూరు ప్రజల తరపున శ్రీ రెడ్డిగారికి స్వాగత పత్రము సమర్పించబడింది.

——

(మొదటి పేజీ తరువాయి)

దేశపు వనరులు పరిమిత మయినందున యిప్పటి ఉత్పత్తి శక్తినీ గరిష్ఠ ప్రమాణంలో వినియోగించుకునేందుకు కృషిసాగాలని ఉపమంత్రి అన్నారు.

తృతీయ ప్రణాళిక క్రింద, పబ్లిక్, ప్రయివేటు రంగాలలో పరిశ్రమలూ, గమలఅభివృద్ధి కార్యక్రమాలకు రూ 8వేలకోట్లు పెట్టుబడి అవసరమవుతుందనీ, అందులో దాదాపు రూ. 1840 కోట్లు విదేశమారక ద్రవ్యమేనని శ్రీ సతీశ్ చంద్ర వెల్లడించారు.

గత శతాబ్దంలో పారిశ్రామిక రంగపు ప్రగతిని గురించి ప్రస్తావిస్తూ, ఇనుము, ఉక్కు, భారీ యింజనీరింగు, మూలరసాయనికాలూ, భారీయంత్ర నిర్మాణం- యీ మొదలయిన పరిశ్రమలలో గణనీయమయిన అభివృద్ధి సాధించబడిందని ఆయన చెప్పారు. పబ్లిక్ రంగంలో కొత్త పరిశ్రమలను స్థాపించేటప్పుడు ఆర్థిక, సాంకేతిక కారణాలు అడ్డురాని సందర్భాలలో, వెనుకబడిన ప్రాంతాలకు ప్రాధాన్యమివ్వబడుతుందనీ, తృతీయ ప్రణాళికా కాలములో కూడా ఈ విధానమే కొనసాగుతుందనీ ఆయన తెలియజేశారు.

టి. సి. పోయినది

ప్రభుత్వోన్నత పాఠశాల సిద్దిపేటచే టి. సి. నెం. 27, రిజిస్టర్ నెం. 3028, విద్యార్థి పేరు సి. ముత్తంరెడ్డి, 10 వ తరగతి సి డివిజన్, తండ్రిపేరు బాలకృష్ణారెడ్డి పేర యివ్వబడిన టి. సి. పోయినది. ఎవరికైన దొరికితే మీదపై స్కూల్ అడ్రసుకు అందజేయగలరు.

నేడే చూడండి!

ఎ. వి. ఎమ్స్:

ధనయ

(హిందీ)

తా: ఆషాఫారెఖ్, సునిల్ దత్, నిరూపారాయ్, నజీర్ హుస్సేన్, మోహన్ ఛోటి, లలితాపావర్.

సంభాషణలు, లిరిక్స్: రాజేంద్ర కృష్ణ.

సంగీతం: సలీల్ చౌదరి.

దర్శకత్వం: హృషికేశ్ ముఖర్జీ.

ప్రభాత్-హైద్రాబాద్.

నేడు, రేపు 4 ఆటలు: 12-01, 3-00, 6-15, 9-30.

ప్యారడైజ్-సికింద్రాబాద్.

ప్రతిరోజు 3 ఆటలు: 3